# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



విలేకర్లు కావలెను

ప్రజా గొంతుక

దిన పత్రిక & చానల్‌లో తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గలలో,మండలలో రిపోర్టర్లు కావలెను.

ఆసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం కలదు.

సంప్రదించండి 9948686969



తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :499 (కాంప్లిమెంటరీ కాపీ) పేజీలు : 12 సోమవారం 07 అక్టోబర్ 2024

Digital Edition


# వక్స్ సవరణ బిల్లును వ్యతిరేకిస్తున్నాము

ప్రజా గొంతుక డెస్క్



కేంద్రంలోని మోదీ ప్రభుత్వం తీసుకొస్తున్న వక్స్ సవరణ బిల్లును తాముతీవ్రంగావ్యతిరేకిస్తున్నామని ఎంఐఎం అధినేత హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ అన్నారు. మోదీ ప్రభుత్వం మైనారిటీలపై చట్టాలు తీసుకొచ్చి తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తుందని తీవ్రస్థాయిలో మండిపడ్డారు.ఆదివారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఖిల్లా రోడ్డులో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో హైదరాబాద్ ఎంపీ ఒవైసీ అసదుద్దీన్ మాట్లాడుతూ.. దేశంలోని 90 శాతం మసీదులకు ఎలాంటి యాజమాన్యాన్ని రుజువు చేసే పత్రాలు లేవని తెలిపారు. వక్స్ బిల్లు సవరణ బిల్లు చట్టంగా మారితే మసీదులు, ఇతర ముస్లిం మతస్థలాలను లాక్కుంటారని ఆరోపించారు.ఒక్కసారి ముస్లింలు ఒక స్థలాన్ని ప్రార్థన స్థలంగా ఉపయోగించడం ప్రారంభిస్తే.. ఆ స్థలం శాశ్వతంగా ముస్లింల ఆస్తిగా మారుతుందని ఇప్పుడు మోడీ ప్రభుత్వం ఆ నిబంధనను మారుస్తుందని వెల్లడించారు. యువతలో మార్పు రావాలని పిలుపు నిచ్చారు. గల్లీ నుంచి ఢిల్లీ దాకా మన నాయకుడు గెలిపించుకోవాల్సిన బాధ్యత మన పైన ఉందన్నారు. తద్వారా మన సమస్యలపై గొంతెతి పోరాడడానికి వీలుగా ఉంటుందన్నారు.పాలస్తీనాపై జరుగుతున్న దాడులను ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ దాడిలో 40 వేలకు పైగా కుటుంబాలు మృత్యువాత పడ్డాయని వాపోయారు. సంవత్సరం పైగా పాలస్తీనా పై దాడులు జరుగుతున్న పట్టించుకోవ డంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# మహిళలకు ఉపాధి లక్ష్యంగా

## చెన్నైలో పింక్ కలర్ ఆటోలు

ప్రజా గొంతుక డెస్క్ తమిళనాడు ప్రభుత్వం కొత్త చొరవతో, మహిళలు మరియు పిల్లలు సురక్షితంగా ప్రయాణించడానికి త్వరలో చెన్నైలో పింక్ కలర్ ఆటోలను ప్రవేశపెట్టనున్నారు.మరికొద్ది రోజుల్లో ఈ సర్వీసుకు సంబంధించి తమిళనాడు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయనున్నట్లు సమాచారం.మొదటి దశలో చెన్నైలో ప్రయాణించేందుకు 250 పింక్ ఆటోలను తయారు చేయనున్నారు.ఈ పథకం కింద తమిళనాడు ప్రభుత్వం ఆటో డ్రైవర్లుగా పనిచేయాలనుకునే మహిళలకు ప్రత్యేక సహాయంగా రూ.లక్ష సబ్సిడీని అందించాలని యోచిస్తోంది. దీని ద్వారా మహిళలు ఆటోడ్రైవర్లుగా, ఏకైక పారిశ్రామికవేత్తలుగా స్థిరపడాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇందుకోసం మరింత మంది మహిళలను ప్రోత్సహించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి.చెన్నైలో పింక్ ఆటోలను విజయవంతంగా ప్రారంభించిన తర్వాత, ఈ సేవలను ఇతర జిల్లాలకు కూడా విస్తరించనున్నారు. ఇది మహిళల కోసం ప్రత్యేకంగా సురక్షితమైన ప్రయాణ సేవను సృష్టిస్తుంది మరియు మహిళలు కొత్త ఉపాధి రంగాలలో ఎదగడానికి అవకాశాలను సృష్టిస్తుంది.




# తెలంగాణ ఏర్పడిన తర్వాత

# అతిపెద్ద రైతు రుణమాఫీ



ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ తప్పుడు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందన్న ప్రధాని మోదీ వ్యాఖ్యలపై సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. ప్రధాని మోదీ చేసిన వ్యాఖ్యలను సహా తీవ్రంగా ఖండించారు. రైతు రుణమాఫీపై మోదీ చేసిన వ్యాఖ్యలు తనను ఆశ్చర్యానికి గురిచేశాయన్నారు. జరుగుతున్న వాస్తవాలకు మోదీ మాటలకు పొంతన లేకపోవడం తనను బాధించిందని అన్నారు. ఈ సందర్భంగా ఆధారాలతో ప్రధాని మోదీకి రేవంత్ లేఖ రాశారు.తమ ప్రభుత్వంలో ఇచ్చిన హామీ మేరకు రూ.2 లక్షల లోపు ప్రతి పంట రుణాన్ని పూర్తిగా మాఫీ చేశామని సీఎం రేవంత్ అన్నారు. 22,22,067 మంది రైతులకు, రూ. 17,869.22 కోట్లు రుణమాఫీ చేశామన్నారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత అతిపెద్ద రైతు రుణమాఫీ ఇదేనని అన్నారు. రూ.2 లక్షలకు పైగా రుణాలు ఉన్న రైతులకు త్వరలో మాఫీ చేస్తామని ప్రకటించారు.వ్యవసాయాభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వడంలో ఈ కార్యక్రమం ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తుందని ఆశిస్తున్నట్లు ఆయన తెలిపారు. తెలంగాణలో రైతు సంక్షేమం కోసం చేస్తున్న ఈ ప్రయత్నానికి మీ పూర్తి సహకారం, మార్గదర్శకత్వం కావాలని అభ్యర్థిస్తున్నట్లు ఆయన తెలిపారు.

# ద్రోహులకు పార్టీలో ప్రవేశం లేదు



ప్రజా గొంతుక డెస్క్ త్వరలో మహారాష్ట్ర లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలోనే మాజీ ముఖ్యమంత్రి, శివసేన (యూబీటీ) అధ్యక్షుడు ఉద్ధవ్ ఠాక్రే కీలక వ్యాఖ్యలు చేశారు.అధికారపక్ష నేతలు త్వరలో నిరుద్యోగులుగా మారనున్నారని.. అయితే, ఆ ద్రోహులకు మాత్రం తమ పార్టీలో ప్రవేశం లేదన్నారు.

# శిల్పకళా వేదికలో 'కొలువుల పండుగ'




ప్రజా గొంతుక డెస్క్ గత ప్రభుత్వం ఉద్యోగాల భర్తీని సంవత్సరాల కొద్దీ సాగదీసిందని, నోటిఫికేషన్ల దశలోనే కొన్నేళ్ల పాటు ఉంచారని ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి అన్నారు. హైదరాబాద్ శిల్పకళా వేదికలో ఏర్పాటు చేసిన 'కొలువుల పండుగ' కార్యక్రమంలో సీఎం పాల్గొని ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపికైన 1,635 మందికి నియామక పత్రాలు అందజేశారు. వివిధశాఖల్లో ఉద్యోగాలు పొందిన వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ పునర్నిర్మాణంలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. "ఇంజనీర్ల గొప్పతనం ఈ సమాజానికి చాలా అవసరం. 360 కి.మీ రీజినల్ రింగ్ రోడ్డు, రేడియల్ రోడ్స్ మీ చేతుల మీదుగా నిర్మాణం కాబోతున్నాయి. ఎయిర్పోర్టుకు కూతవేటు దూరంలో ఫ్యూచర్ సిటీ, ఫార్మాసిటీ నిర్మాణం కాబోతున్నాయి. 55 కి.మీ మూసీ రివర్ డెవలప్మెంట్ ప్రాజెక్టు పూర్తి చేసి దేశానికి ఆదర్శం నిలబెడతాం. మార్పు రావాలి, కాంగ్రెస్ గెలవాలన్న ఆలోచనతో నేను చేపట్టిన 'విద్యార్థి నిరుద్యోగ జంగ్ సైరన్'కు మీరంతా మద్దతిచ్చారు. కేసీఆర్, ఆయన కుటుంబంలోనిమార్పు రావాలి, కాంగ్రెస్ గెలవాలన్న ఆలోచనతో ఆనాడు నేను చేపట్టిన 'విద్యార్థి నిరుద్యోగ జంగ్ సైరన్'కు మీరంతా మద్దతిచ్చారు. కేసీఆర్, ఆయన కుటుంబంలోని వారి ఉద్యోగాలు పోతేనే పేదలకు ఉద్యోగాలు వస్తాయని ఆనాడు చెప్పాను. నేను చెప్పినట్టే కేసీఆర్ ఉద్యోగం పోయింది.. ఇప్పుడు పేదలకు ఉద్యోగాలు వస్తున్నాయి. కొన్ని సంవత్సరాల నుంచి నియామకాలు జరగక, ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేక, లక్షలాది మంది నిరుద్యోగ యువకులు నిరాశచెందారు. మా మంత్రి వర్గం ఆలోచన చేసి సంవత్సరాల కొద్దీ వాయిదా పడుతున్న ప్రభుత్వ ఉద్యోగాలకు పరిష్కారం చూపించింది. 90 రోజుల్లోనే 30వేల ఉద్యోగాలు ఇచ్చి వారి తల్లిదండ్రుల కళ్లల్లో ఆనందం చూసే విధంగా చేశాం. ఈనెల 9న సాయంత్రం 4గంటలకు ఎల్బీస్టేడియంలో 11,063 టీచర్ల ఉద్యోగ నియామక పత్రాలు అందించబోతున్నాం. వందేళ్ల అనుభవం ఒకవైపు ఉంటే.. పదేళ్ల దుర్మార్గం ఒకవైపు ఉంది. విశ్వాసంతో ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని అందరం నిలబెట్టుకుందాం. తెలంగాణ ఉద్యమం అనే ముసుగు వల్ల కేసీఆర్ ఎన్నో ఏళ్లు గౌరవం పొందారు. మొన్నటి వరకు ఆయన పొందిన గౌరవం తెలంగాణ ఉద్యమం ఘనతే తప్ప ఆయన గొప్పతనం కాదు" అని రేవంత్రెడ్డి విమర్శించారు.

# త్వరలో యాదాద్రి

# ఆలయానికి కొత్త రూపు..

## స్వర్ణ తాపడానికి డిజైన్ ఖరారు..



ప్రజా గొంతుక డెస్క్ ప్రపంచ అద్భుత ఆధ్యాత్మిక క్షేత్రంగా విరాజిల్లుతున్న యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహస్వామి ఆలయం త్వరలోనే కొత్త రూపు సంతరించుకోనుంది. తిరుమల తిరుపతి దేవస్థానం తరహాలో.. ఆలయ విమాన గోపుర స్వర్ణమయం కానుంది. ఇందుకు సంబంధించిన డిజైన్ను అధికారులు ఖరారు చేశారు.ప్రపంచ అద్భుత ఆధ్యాత్మిక క్షేత్రంగా విరాజిల్లుతున్న యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహస్వామి ఆలయం త్వరలోనే కొత్త రూపు సంతరించుకోనుంది. తిరుమల తిరుపతి దేవస్థానం తరహాలో.. ఆలయ విమాన గోపుర స్వర్ణమయం కానుంది. ఇందుకు సంబంధించిన డిజైన్ను అధికారులు ఖరారు చేశారు. ఆలయ విమాన గోపురాన్ని స్వర్ణమయం చేసే పనులను అధికారులు వేగవంతం చేశారు.యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహస్వామి దేవాలయాన్ని మాజీ సీఎం కేసీఆర్ పునర్నిర్మాణం చేపట్టారు. ఆలయ పునర్నిర్మాణం తర్వాత భక్తుల తాకిడి ఎక్కువైంది. లక్ష్మీ నరసింహస్వామి దివ్య విమాన గోపురాన్ని127 కిలోల స్వచ్ఛమైన బంగారంతో తాపడం చేయాలని, అందుకు భక్తులందరిని భాగస్వామ్యం చేయాలని అప్పటి సీఎం కేసీఆర్ భావించారు. బంగారు తాపడం కోసం మాజీ సీఎం కేసీఆర్ కిలో 16 తులాల బంగారాన్ని స్వామివారికి విరాళంగా అందజేశారు.ప్రధాన ఆలయ దివ్య గోపురం స్వర్ణ తాపడానికి మొత్తం 127 కిలోల బంగారు తాపడం కోసం రూ.65 కోట్ల వరకు ఖర్చు అవుతుందని అంచనా వేశారు. స్వర్ణ తాపడానికి ఆశించినట్లుగా దాతల నుంచి స్పందన రాలేదు. ఇప్పటి వరకు దాతల నుంచి విరాళాల ద్వారా పదకొండు కిలోల బంగారం, రూ.20 కోట్ల నగదు చేకూరినట్లు అధికారులు చెప్పుతున్నారు. గతంలో చేపట్టిన ఆలయ స్వర్ణ తాపడం పనులు రాగి తొడుగుల వరకే పరిమితమైంది. ప్రస్తు సీఎం రేవంత్రెడ్డి ఆదేశాలతో దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ.. ఆలయ అధికారులతో స్వర్ణ తాపడంపై సమీక్షించారు. స్వర్ణ తాపడానికి బంగారాన్ని సమకూర్చి అప్పగించేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది.ఆలయ హుండీల ద్వారా 1300 కిలోల వెండి, నగల రూపంలో వచ్చిన బంగారాన్ని విమాన గోపురం తయారీకి వినియోగించాలని ప్రభుత్వం భావిస్తోంది.

# సిపిఐ[ఎం] నూతన కార్యదర్శి గా చింతల సుదర్శన్ ఎన్నిక

**ప్రజా గొంతుకు న్యూస్/ చౌటుప్పల్**




యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మండల్ భారత కమ్యూనిస్టు పార్టీ మార్కిస్ట్ చిన్న కొండూరు గ్రామ శాఖ 18వ మహాసభలో ఏకగ్రీవంగా నూతన పార్టీ గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శిగా చింతల సుదర్శన్ సహాయ కార్యదర్శిగా గరిషే నరసింహ సబ్ శాఖలు కార్యదర్శి సహాయ కార్యదర్శిలుగా (1)తూర్పునూరు జంగయ్య చీమ కంఢ్ల రామచంద్రం(2) చెరుకు రమేష్ మాంఢ్రకోటయ్య (3) తిగుల్ల రమేష్ జింకల రమేష్(4) బెల్లి వెంకటేశం ఎండి సోయల్ (5) %ంని% ఇబ్రహీం గర్శ శ్రీకాంత్( 6) మహిళా శాఖ కార్యదర్శగా గర్శ భద్రమ్మ సహాయ కార్యదర్శిగా చెరుకు లక్ష్మమ్మ మరో 23 మందితో నూతన కమిటీ ఏర్పడ చేయడం జరిగింది నూతన కార్యదర్శి చింతల సుదర్శన్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత పేద మధ్య తరగతి ప్రజలను పూర్తిగా మర్చిపోవడం జరిగింది రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆరు హామీలను మహిళలకు ఉచిత బస్సు తప్ప ఇతర హామీలు ఏమి నెరవేర్చలేదు వితంతు వృద్యాప వికలాంగుల పింఛను నేను అధికారంలోకి వచ్చిన తర్వాత నాలుగు 2000 నుంచి 4000 3000 నుంచి 6000 పెంచుతానని చెప్పిన రేవంత్ రెడ్డి సర్కార్ నేటికి పది నెలలు కావస్తున్న పెంచడం లేదు రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తానని ఇంతవరకు ఇవ్వలేదు హైడ్రా పేరుతో పేద మధ్యతరగతి ప్రజల ఇండ్లను పూల గొడుతూ బడా బాబుల పేర్ల మీద ఉన్న ఇండ్లను కూలగొట్టకుండా ప్రజలను ఇబ్బంది పెడుతున్నారు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు లేనియెడల పేద మధ్య తరగతి ప్రజలను కలుపుకొని పెద్ద ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు

# ఇసుక అక్రమ రవాణాలో 61 మందిపై కేసులు

**ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా**



మొన్న ఏడుగురు.. నేడు 53 మంది రిమాండ్

మానేరు నుంచి ఇసుక అక్రమ రవాణా చేసిన 81 మందిపై కరీంనగర్ జిల్లా జమ్మికుంట సీఐ రవి కేసులు నమోదు చేశారు. కొద్దిరో జుల క్రితం ఏడుగురు. శనివారం సాయంత్రం 53 మంది ఇసుకాసురులను అరెస్టు చేసి, రిమాండ్కు తరలిం చారు.ఆయన తెలిపిన వివరాల ప్రకారం.జమ్మికుంట మండలంలోని శంభునిపల్లి సమీపంలో కొందరు అక్ర మార్కులు మానేరు నుంచి ఇసుక తోడి డంపుగా నిల్వ చేశారు. గమనించిన పలువురు అధికారులకు ఫిర్యాదు చేయగా, సదరు ఇసుక డంపును సీజ్ చేశారు.1,500 ట్రిప్పుల ఇసుక ఉన్నట్టు అంచనా వేశారు. ఒక్కో ట్రిప్పు నకు లెక్కగట్టారు. మొత్తంగా రూ.27 లక్షలుగా నిర్ణయిం చారు. డంపులో ఉన్న ఇసుకను గత నెల 2న వేలం వేస్తు న్నట్టు జమ్మికుంట తహసీల్దార్ రమేశ్బాబు ప్రకటన జారీ చేశారు. తహసీల్దార్ ఆధ్వర్యంలో రెవెన్యూ అధికా రులు వేలం వేశారు. అంచనాలకు మించి సమీప గ్రామా నికి చెందిన రమేశ్ అనే వ్యక్తి రూ.53 లక్షలకు ఇసుక డంపును దక్కించుకున్నాడు. వేలం పాట డబ్బులను పది రోజుల్లోగా రెవెన్యూ శాఖకు చెల్లించాడు. డంపును నెలరోజుల్లోగా ఖాళీ చేయాలని తహసీల్దార్ చెప్పారు.అయితే.ఇసుక డంపును కాంట్రాక్టర్ రమేశ్తో పాటు మాధవరావు తదితరులు లారీల ద్వారా దూర ప్రాంతా లకు తరలించడం ప్రారంభించారు. ఇదే సమయంలో.. మాధవరావు తదితరులు కలిసి విలాసాగర్, తనుగుల, గంఢ్రపల్లి తదితర గ్రామాలకు చెందిన ఇసుక అక్రమ రవాణాదారులను కలిశారు.డంపు వద్దకు ఇసుక అక్ర మంగా రవాణా చేసుకున్నారు. గత నెల 26న నాలుగు లారీలు ఇసుక తరలిస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. ఎలాంటి పత్రాలు లేకపోవడంతో లారీలతోపాటు ఎక్స్క వేటర్ను సీజ్ చేసి కేసు నమోదు చేశారు. కాంట్రాక్టర్ మాధవరావును అదుపులోకి తీసుకుని విచారించారు.

# ప్రపంచ విద్యార్థి పోరాటాలకు
# స్ఫూర్తి ప్రదాత కామ్రేడ్ జార్జ్

**ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 21న ఖమ్మం నగరంలో, 24న హైదరాబాదులో జరిగే 50 సంవత్సరాల అర్ధ శతాబ్దోత్సవ సభను జయప్రదం చేయాలనీ కోరుతూ కొత్తగూడెంలోని ప్రకృతి ఆశ్రమం నందు పోస్టర్ ఆవిష్కరణ చేసి, పూర్వ విద్యార్థుల సన్నాహక సభ నిర్వహించడం జరిగింది.దీనికి అధ్యక్ష వర్గంగా ప్రస్తుత పి డి ఎస్ యు జిల్లా కార్యదర్శి ఇరప రాజేష్, ఉపాధ్యక్షులు ప్రణయ్ కుమార్ అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా పి.డి.ఎస్.యు ఉమ్మడి ఖమ్మం జిల్లా మొదటి అధ్యక్షులు భత్తుల రాఘవరావు భత్తుల వెంకటేశ్వర్లు సోదరుడు ఉమ్మడి ఖమ్మం జిల్లా రెండో అధ్యక్షులు టి సత్యనారాయణ పాల్గొని మాట్లాడుతూ. 50 ఏళ్ల విప్లవ ప్రస్థానంలో విద్యార్థుల పక్షాన పిడిఎస్యు నిలబడి విద్యార్థుల విద్యా హక్కుల కోసం వీరోచితంగా పోరాడిందని.”దున్నేవారికే భూమి”నినాదంతో మన దేశంలో జరిగిన తెలంగాణ పోరాటాలతో ప్రభావితమైన ఉస్మానియా విద్యార్థులు కామ్రేడ్ జార్జి రెడ్డి నాయకత్వంలో పిడిఎస్ ను ఏర్పరిచారని. సరిగ్గా 2024 అక్టోబర్ నాటికి 50 ఏళ్లు నిండుతున్నాయని వారు అన్నారు. పాలకులు మారుతున్న వారి స్వభావం వారి విధానాలు మారడం లేదని ముఖ్యంగా బీజేపీ గత 10 ఏండ్లుగా పచ్చి మతోన్మాద కార్పొరేట్ విధానాలను అవలంబించిందని.దేశ భవిష్యత్తును కార్పొరేట్ వ్యవస్థల చేతుల్లో పెట్టి విద్యను ప్రైవేటీకరణ కార్పొరేట్ కర్ణులకు నిచ్చెన వేసిందని వారు అన్నారు. ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకునేందుకు,కార్పొరేట్ ప్రైవేట్ శక్తులకు వ్యతిరేకంగా పోరాడాలని,కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన జాతీయ విద్యా విధానం 2020 ను వ్యతిరేకించాలని, అందరికీ సమానమైన శాస్త్రీయమైన విద్య కోసం పోరాడాలని వారు అన్నారు,




# పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్
# అట్ల బతుకమ్మ సంబరాలు

**ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా**





అట్ల బతుకమ్మ వేడుకలు ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్ నందు వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగిందని 45వ డివిజన్ కార్పొరేటర్ పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బుడిగెం శ్రీనివాస్ తెలిపారు. ఈరోజు పెవిలియన్ గ్రౌండ్ నందు 5వ రోజు అట్ల బతుకమ్మ సంబరాలు నడక సాదకుల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బతుకమ్మ ఈ పేరు చెబితేనే గుర్తొస్తుంది తెలంగాణ సాంస్కృతిక వైభవం. మానవ జీవితానికి ప్రకృతితో పెనవేసుకున్న బంధం. సాంప్రదాయాలకు ప్రాధాన్యత నిచ్చే తెలంగాణ రాష్ట్ర ఉత్సవం బతుకమ్మ. ప్రతి సంవత్సరం తెలంగాణ సాంప్రదాయాలకు చిహ్నంగా ఉన్న బతుకమ్మ పండుగను ఘనంగా జరుపుకుంటున్నామని.ఈ సంవత్సరం కూడా బతుకమ్మ వేడుకలు ప్రస్తుతం అంగరంగ వైభవంగా పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుపుతున్నామని అన్నారు. బతుకమ్మ వేడుకలలో తొమ్మిదిరోజులు రకరకాలుగా గౌరమ్మను మహిళలు పూజిస్తున్నారనిఒక్కో రోజు ఒక్కో రకమైన ప్రసాదాన్ని తయారు చేసి గౌరమ్మకు నైవేద్యంగా సమర్పించి అందరూ సుఖ శాంతులతో ఉండాలని కోరుకుంటున్నారు. మహిళ సోదరీమణులు ఈ తొమ్మిది రోజులు బతుకమ్మ సంబరాలు ఘనంగా సంతోషంగా నిర్వహించుకోవాలని తెలిపారు.ఈ సందర్భంగా జరిగిన బతుకమ్మ వేడుకల్లో పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ కమిటీ సభ్యులు కార్యదర్శి కొండమీద వెంకట్, కో శాధికారి పిల్లి సుదర్శన్, సభ్యులు దామోదర్ రెడ్డి, కార్మిక సంఘం నాయకులు మంద వెంకటేశ్వర్లు,నర్సింహారావు,విజయ్,హరి, గోవర్ధన్ రావు,కోటయ్య,భాస్కర్ రావు, మహిళలు మంగ. బుర్రి ఇందిరా,పద్మ,కళ్యాణి, రమాదేవి,ఉదయ లక్ష్మి,కళావతి తదితరులు పాల్గొన్నారు.

# సికింద్రాబాద్ టు గోవా

## రైలు కు స్వాగతం పలికిన షాద్ నగర్ బిజెపి నాయకులు




ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో



కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, సికింద్రాబాద్ బాద్ నుండి గోవా వందే భారత్ ఎక్స్ ప్రెస్ రైలును నూతనంగా ఈరోజు ప్రారంభించడం జరిగింది.షాద్ నగర్ మీదుగా వెళ్తున్న సికింద్రాబాద్ టు గోవా వందేబారత్ రైలుకు షాద్ నగర్ బిజెపి నాయకులు ఘనంగా స్వాగతం పలకడం జరిగింది.పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ..రాబోయే రోజుల్లో ఎంపీ అరుణమ్మ గారి చొరవతో త్వరలోనే,ఎమ్ ఎమ్ టి ఎస్,రైలును షాద్ నగర్ వరకు పొడిగించే ప్రయత్నం చేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమం లో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, అందె బాబయ్య, బిజెపి సీనియర్ నాయకులు ఇస్నాతి శ్రీనివాస్, మోహన్ సింగ్,కందూరి మనోహర్ రెడ్డి, చేగు సుధాకర్, చెట్ల వెంకటేష్, వంశీకృష్ణ, మల్ రెడ్డి మహేందర్ %య%రెడ్డి,పసుల నర్సింహా యాదవ్, అత్తాపూర్ మహేందర్ రెడ్డి,ఎంకనోళ్ల వెంకటేష్, మఠం ఋషికేష్,శివ, బాల్ రెడ్డి,బాల్ రాజ్,జంబుల నర్సింహా, కరెడ్ల నరేందర్ రెడ్డి,కృష్ణ,అనిల్ తదితరులు ఉన్నారు.

# శంషాబాద్ విమానాశ్రయంలో ఉమ్రా యాత్రకు

## వెళుతున్న బాబర్ కు వీడ్కోలు పలికిన నేతలు

### షాద్ నగర్ నేతలు ఇబ్రహీం, రఘు, జేపీ దర్గాకు చెందిన హాబీబ్ తదితరుల సన్మానం

**ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో**



ఉమ్రా యాత్ర కోసం విదేశాలకు బయలుదేరి వెళుతున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత మహమ్మద్ అలీ ఖాన్ బాబర్ కు పలువురు కాంగ్రెస్ నాయకులు ఆదివారం శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో వీడ్కోలు పలికారు. అదేవిధంగా జేపీ దర్గాకు చెందిన హబీబ్ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో కూడా పలువురు వీడ్కోలు పలికారు. ఆదివారం శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు రఘు అగ్గనూరు బస్వమప్ప, మైనార్టీ నేత ఇబ్రహీం, కబీర్, అలీమ్, సయ్యద్ ఖదీర్, జహీర్, నజీర్, ముబారక్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా జాంగిర్ దర్గాకు చెందిన సయ్యద్ హబీబ్ నేతృత్వంలో సయ్యద్ మహమూద్, మహమ్మద్ అజార్ తదితరులు మహమ్మద్ అలీ ఖాన్ బాబర్ ను సన్మానించారు. ఉమ్రా యాత్ర విజయవంతం కావాలని వారు ఆకాంక్షించారు. తన ఉమ్రా యాత్ర కోసం ఎంతోమంది తనను సన్మానించినందుకు మహమ్మద్ అలీ ఖాన్ బాబర్ ధన్యవాదాలు తెలిపారు.,



# నియోజకవర్గ ప్రజలందరిపై అమ్మవారి ఆశీస్సులు ఉండాలి.

## శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో దేవి నవరాత్రుల సందర్భంగా ప్రత్యేక పూజలు

### పాల్గొన్న ఎమ్మెల్యే శంకర్,మాజీ ఎమ్మెల్యే భీష్మ కిష్టయ్య,పట్టణ అధ్యక్షులు కొంకళ్ళ చెన్నయ్య.



ప్రజా గొంతుక /షాద్ నగర్/ఫరూక్ నగర్:నియోజకవర్గ ప్రజలందరిపై అమ్మవారి ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్.దుర్గామాత నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని,రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో జానం పేట వెంకటేశ్వర స్వామి దేవాలయంలో అమ్మవారి ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు.ఈ



సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు,,,జగత్తులో సర్వ మానావళి పై జగన్మాత ఆశీస్సులు ఉండాలని ఎమ్మెల్యే అన్నారు.అనంతరం ఆలయ అర్చకులు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,మాజీ ఎమ్మెల్యే భీష్మ కిష్టయ్యలను సన్మానించారు.ఈ కార్యక్రమంలో షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే కిష్టయ్య,నేతలు,పట్టణ అధ్యక్షులు కొంకళ్ళ చెన్నయ్య,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అగ్గనూర్ బస్వం,చెంది తిరుపతి రెడ్డి,కౌన్సిలర్ ప్రతాప్ రెడ్డి,టీఎన్జీవోస్ తాలూకా అధ్యక్షులు మల్కయ్య,వెంకట్ రెడ్డి, పోలేపల్లి సందీప్ ప్రదీప్,గంగమోని సత్తయ్య,లింగారెడ్డి గూడ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలి

### మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్
### ఎలికట్ట భవాని మాత దేవాలయం, వీరన్న పేట దుర్గ మాత అమ్మవారికి ప్రత్యేక పూజలు



ప్రజా గొంతుక /రంగా రెడ్డి బ్యూరో

దసరా నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని ఫరూఖ్ నగర్ మండలం ఎలికట్ట శ్రీ భవాని మాత దేవాలయంలో, చౌదరిగూడ మండలం వీరన్నపేట గ్రామంలోని శ్రీ దుర్గా మాత మండపం వద్ద అమ్మ వార్లకు మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ఆదివారం ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. శ్రీ భవాని మాత అమ్మవారికి కుంకుమార్చన చేశారు. అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కోరారు. రైతులు సుభిక్షంగా ఉండాలని, విద్యార్థులు చదువుల్లో ఉత్తమ ప్రతిభను చూపే విధంగా అమ్మవారు ఆశీర్వదించాలని అమ్మవారిని కోరుకున్నట్లు పేర్కొన్నారు. తొమ్మిది రోజులపాటు దేవీ నవరాత్రుల ఉత్సవాలను జరుపుకోవడం మన హిందూ సంస్కృతి సంప్రదాయాలకు నిదర్శమని చెప్పారు. తెలంగాణ ప్రజలకు ప్రత్యేక పర్వదినమైన దసరాను పురస్కరించుకొని అన్ని వర్గాల ప్రజలు బతుకమ్మ ఉత్సవాలలో పాల్గొంటారని, ప్రపంచంలోనే ఎక్కడలేని విధంగా పూలను కొలిచి ప్రకృతిని పూజించే బతుకమ్మ సంబరాలు మన తెలంగాణకే సొంతమని ఈ సందర్భంగా అన్నారు. దసరా పర్వదినాన్ని ప్రజలందరూ సంతోషాల మధ్య, ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఫరూఖ్ నగర్ మండల బీఆర్ఎస్ నాయకులు, చౌదరిగూడెం మండల బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



# అఖిల భారత రైతు కూలి సంఘం జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక

### ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవి పల్లి మండలం రేగళ్ళ గ్రామంలో జరిగిన అఖిల భారత రైతు కూలీ సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనరల్ కౌన్సిల్ లో జిల్లా నూతన కార్యవర్గన్ని 13 మందితో ఎన్నుకోవడం జరిగింది. జిల్లా నూతన కార్యవర్గన్ని ఏఐకే ఎమ్మెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొక్కల భాస్కర్ ప్రకటించారు. జిల్లా నూతన కార్యవర్గం1) అధ్యక్షుడు: ఉప్పరబోయిన రాంమూర్తి ( బంగారు చెలక)2) ఉపాధ్యక్షుడు: పెనక రామస్వామి ( టేకులపల్లి)3) ప్రధాన కార్యదర్శి: కొమరం సత్యనారాయణ (మర్కోడు)4) సహాయ కార్యదర్శి: పూనేం సమ్మయ్య (ఇల్లందు)5) కోశాధికారి: సనప క్రిష్ణ (టేకులపల్లి) కార్యవర్గ సభ్యులు6) బుచ్చిరాజు (మర్కోడు)7) లక్క ( క్రాంతి నగర్)8) మంచినీళ్ళ భాస్కర్ (సుజాత నగర్)9) సుగుణ (పాల్వంచ)10) ఉమ ( రెడ్డి గూడెం).11) సోడి జోగయ్య (పిల్లవలి).12)కో ఆప్షన్.13) కో ఆప్షన్ ఈ కౌన్సిల్ లో పలు తీర్మానాలు అమోదిస్తూ, భవిష్యత్ కర్తవ్యలుగా కార్యక్రమాలు రూపొందించినట్లు నూతనంగా ఎన్నిక అయిన జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఉప్పరబోయిన రాంమూర్తి, కొమరం సత్యనారాయణ లు తెలిపారు.

# తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నూతన రాష్ట్ర కమిటీ ఏర్పాటు



### హైదరాబాద్ అక్టోబర్ 6 ఆల్వాల్ ప్రజా గొంతుక డెస్క్.

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నూతన రాష్ట్ర కమిటీని ఆదివారం హైదరాబాదులోని ఆల్వాల్ లో ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో పూర్తి కమిటీని ప్రకటించడం జరిగింది రాష్ట్ర అధ్యక్షులుగా డాక్టర్ చీమ శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శిగా పటోళ్ల సురేందర్ రెడ్డి మీడియా అధికార ప్రతినిధిగా తాడూరు గగన్ కుమార్. మహిళ. వర్కింగ్ ప్రెసిడెంట్ గా అనంతలక్ష్మి.ప్రధాన కార్యదర్శిగా జానకి రెడ్డి ఉపాధ్యక్షులుగా వీరస్వామి ఇంద్ర కుమార్. జోగు అంజయ్య కోశాధికారిగా జంగా సుదర్శన్. 1969 ఉద్యమకారులుగా కొండా స్వామి శివకుమార్ నేత.ప్రమాణ. స్వీకరణ చేసినారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ మాట్లాడుతూ. నూతనంగా ఏర్పాటైన రాష్ట్ర కమిటీ కి. శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవం సంక్షేమం కోసం ప్రతి ఒక్కరం పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ నాయకులు దయానంద్ రాంబాబు దొమ్మాటి కిరణ్ కుమార్ లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

# మద్యం విక్రయాలపై నిఘా యంత్రాంగం




ప్రజా గొంతుక /రంగా రెడ్డి బ్యూరో

ఫరూఖ్ నగర్ మండలం వెలి జర్ల గ్రామంలో మద్యం విక్రయాలను నివారించేందుకు గ్రామంలో మెజార్టీ యువజన సంఘాలు, యూత్ సభ్యులు ఇక నిర్ణయం తీసుకోవడం జరిగిందని దీనిలో భాగంగానే మద్యం విక్రయాలపై నిఘా యంత్రాంగం చర్యలు చేపడుతుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. గ్రామ పాలకవర్గ సభ్యులు ఇప్పటికే గ్రామంలో ఉన్న మద్యం విక్రయించే నిర్వాహకులకు సమయపాలన పాటించకుండా విక్రయిస్తున్నారని పలువురికి హెచ్చరికలు జారీ చేశారు .ఉదయం 4 గంటల నుండి మద్యం అమ్మకాలు కొనసాగించిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని సంబంధిత శాఖలు చట్ట పరంగా చర్యలు చేపడుతామని పేర్కొన్నారు. అదే విధంగా మైనార్లకు మద్యం మత్తు పదార్థాలు విక్రయిస్తే వారిని గుర్తించి చర్యలు ఉంటాయని తెలిపారు. ఈ విషయంలో గ్రామ సెక్రెటరీ మరియు స్పెషల్ ఆఫీసర్ గారికి తీసుకెళ్లిన తర్వాత గ్రామంలో మద్యం విక్రయంపై ఒక టైమింగ్ పెట్టాలని గ్రామానికి సంబంధించిన సెక్రెటరీ మరియు గ్రామ సీనియర్ నాయకుల సూచన మేరకు గ్రామంలో ఉన్న వివిధ సంఘాలు అంటే డా అంబేద్కర్ యువజన సంఘం, ఛత్రపతి శివాజీ యువజన సంఘం, స్వామి వివేకానంద యువజన సంఘం, భగత్ సింగ్ యువజన సంఘం, చంద్రశేఖర్ ఆజాద్ యువజన సంఘం, తీరంగా యువజన సంఘం, యువతరం యువజన సంఘం అన్ని సంఘాలు అన్నీ కలిసి మరియు యువకులు ఈ నిర్ణయానికి కట్టుబడి ఉన్నట్టు తెలిపారు.

## మడివేలు మాచిదేవ జాతర మహోత్సవంలో

# పాల్గొన్న నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ

### ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి :షేక్ షాకీర్ అక్టోబర్06: నాగార్జున సాగర్ నియోజక వర్గం

నల్లగొండ జిల్లా:నాగార్జునసాగర్ నియోజకవర్గం.తిరుమలగిరి సాగర్ మండల కేంద్రంలోరజకుల సంఘం ఆహ్వానం మేరకువారి కుల దైవం మడైలయ్య(మడివేలు మాచి దేవా) జాతర మహోత్సవానికి ముఖ్యఅతిగా హాజరైన.నల్గొండ జిల్లా శాసనమండలి సభ్యులు యం.సికోటిరెడ్డి ఎమ్మెల్సీరజకుల సంఘం నాయకులు మరియు మహిళలతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి, జాతరలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలోఅనుముల మండలం మాజీ ఎంపీపీ అల్లిపెద్దిరాజు యాదవ్,మండల మాజీ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బివి రమణ రాజు,మండల టిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నాగేండ్ల వెంకట్ రెడ్డి, ఫర్టిలైజర్ రాంబాబు, రజక సంఘం నాయకులు పాతన పోయిన భాస్కర్, చంద్రయ్య, చిన్న పుల్లయ్య, వనమాలు, పాతనబోయిన సురేష్,రంగయ్య, రాంబాబు, నాగేశ్వరరావు, ప్రశాంత్, రమేష్, రజక సంఘం మహిళ నాయకురాలు ఎల్లమ్మ, నాగమ్మ,లలిత,మరియు రజక సంఘం యువతీ, యువకులు తదితరులు పాల్గొన్నారు.



## గ్రామపంచాయతీ లో నిధులు దుర్వినియోగం..

## డిఎల్పీపిఓ విచారణ,రికార్డులు స్వాధీనం..!

(ప్రజా గొంతుక న్యూస్)నల్లగొండ జిల్లా ప్రతినిధి: అక్టోబర్:06



నల్గొండ జిల్లా మిర్యాలగూడ రెవిన్యూ డివిజన్ పరిధిలోని త్రిపురారం మండలం పెద్దదేవులపల్లి గ్రామపంచాయతీలో 15వ ఫైనాన్స్ నిధులు దుర్వినియోగం పై మిర్యాలగూడ డి ఎల్ పి ఓ రాఘవరావు విచారణ చేశారు. గ్రామపంచాయతీ రికార్డులను స్వాధీనం చేసుకున్నారు.వివరాల ప్రకారం.. గత నెల 23వ తేదీన గ్రామానికి చెందిన యువకుడు ఇరిగి క్రాంతి కుమార్ జిల్లా కలెక్టర్ కు గ్రామపంచాయతీ 15 ఫైనాన్స్ నిధుల విషయంపై దుర్వినియోగం జరిగిందని ఫిర్యాదు చేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు డిఎల్పిఓ రాఘవరావు గ్రామపంచాయతీ కార్యాలయంలో విచారణ జరిపి రికార్డులను స్వాధీనం చేసుకున్నారు.గ్రామపంచాయతీ సిబ్బందికి మూడు నెలలుగా జీతాలు ఇవ్వకపోవడంతో సిబ్బంది జీవితాలు ఇప్పిస్తానని హామీ ఇచ్చారు

## సాయి సన్నిధి ప్లాట్, విల్లాస్, రిసార్ట్స్ లకు సంభందించిన వెంచర్ ను సినీ హీరోలు శ్రీకాంత్, తరుణ్ కలిసి ప్రారంభించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

ప్రజా గొంతుక అక్టోబర్ 6 డివిజన్ ప్రతినిధి సిరందాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ





చింతపల్లి మండల పరిధిలోని శ్రీ సాయి సన్నిధి ఆలయం వెనుక అరు మరియు శ్రీమిత్ర స్థిరాస్తి రంగంలో దిగ్గజ సంస్థలు వారు ఏర్పాటు చేసిన సాయి సన్నిధి పూర్తిస్థాయిలో డీటీసీపీ లే ఔట్‌తో కూడిన ప్లాట్, విల్లాస్, రిసార్ట్స్ లకు సంబందించిన వెంచర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై, సినీ హీరోలు శ్రీకాంత్, తరుణ్ కలిసి వెంచర్ ను ప్రారంభించి,అరు మరియు శ్రీమిత్ర సంస్థ వారికి శుభాకాంక్షలు తెలిపిన దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ .వెంచర్లు ఏర్పాటు చేసే నిర్వాహకులు ప్రభుత్వ నిబంధనలకు అనుకూలంగా ఏర్పాటు చేసుకోవాలని, పూర్తిస్థాయిలో డీటీసీపీ లే ఔట్‌తో ప్లాట్లను వినియోగదారులకు విక్రయించాలని సూచించారు. పాట్లను కొన్న తర్వాత ఇబ్బందులు పడకూడదని నిర్వాహకులే పూర్తిస్థాయిలో వారికి నమ్మకం కలిగించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు నాయకులు వివిధ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు,పలు సంస్థ వారు,కాంగ్రెస్ పార్టీ యువజన విభాగ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాలేజి విద్యార్థులకు అక్రమంగా గంజాయి విక్రయిస్తున్న యువకున్ని అరెస్ట్ చేసిన నార్కట్ పల్లి పోలీసులు.

(ప్రజా గొంతుక న్యూస్) నల్లగొండ జిల్లా ప్రతినిధి అక్టోబర్06:



నల్లగొండ జిల్లా నార్కట్ పల్లి లో కాలేజి విద్యార్థులకు అక్రమంగా గంజాయి విక్రయిస్తున్న యువకున్ని అరెస్ట్ చేసిన నార్కట్ పల్లి పోలీసులు.పట్టుబడ్డ నిందితుడి నుంచి 650 గ్రాముల గంజాయి,ఒక స్కూటి స్వాధీనంగంజాయి సరఫరా, అమ్మే వ్యక్తుల పైనే కాకుండా,సేవించే వినియోగించే వ్యక్తుల పైన కూడా చట్ట పరమైన కఠిన చర్యలు.మాదకద్రవ్యాలను సరఫరా చేసేవారి గురించి మీకు సమాచారం తెలిసిన వెంటనే,డయల్ 100 మరియు డయల్ 8712670266 ద్వారా లేదా సమాచారం తెలియజేయండి.జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్.

## గడ్డి అన్నారం మార్కెట్ చైర్మన్ గా చిలుక మధుసూదన్ రెడ్డిని

మర్యాదపూర్వక కలిసి, సన్మానించిన, శంషాబాద్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పి. సంజయ్ యాదవ్

ప్రజా గొంతుక /రంగా రెడ్డి బ్యూరో



రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని,రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మెట్టు మండలం బాటసింగారం లోని గడ్డి అన్నారం పండ్ల మార్కెట్ కమిటీ చైర్మన్ గా చిలుక మధుసూదన్ రెడ్డి,ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు స్వీకరించిన్న చిలుక మధుసూదన్ రెడ్డిని మర్యాదపురం కంగా కలిసి, శాలువతో సత్కరించిన, శంషాబాద్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,సంజయ్ యాదవ్, శంషాబాద్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఈ సందర్భంగా సంజయ్ యాదవ్,మాట్లాడుతూ గత పదేళ్లలో రైతులకు బీఆర్ఎస్ ప్రభుత్వం ఎలాంటి న్యాయం చేయలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల లో మొదట చెప్పిన విధంగా రైతుల కోసం పనిచేస్తుంటే ఓర్వలేక ప్రభుత్వంపై విష ప్రచారాలు చేస్తూ అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ మీద, సీఎం రేవంత్ రెడ్డి మీద అసత్య ప్రచారాలు చేస్తున్నారు అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మీద మన్ను పోసే ప్రయత్నాలు చేస్తున్నారు పదేళ్లలో అధికారంలో ఉండి కూడా లక్ష రూపాయలు కూడా రుణమాఫీ చేయలేని టిఆర్ఎస్ పార్టీ నాయకులు ధర్నాలు, డ్రామాలు చేస్తున్నారని విమర్శించారు. పదేళ్లలో ఒక్కసారైనా ఏకకాలంలో రుణమాఫీ చేశారా అని ప్రశ్నించారు. గడ్డి అన్నారం మార్కెట్ అతిపెద్ద మార్కెట్ అని ఇలాంటి మార్కెట్ లో టిఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రజా పాలనలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తే వీటి పైన కూడా విష ప్రసారాలు చేస్తున్నారు అని సంజయ్ యాదవ్ దుయ్యబట్టారు. తెలంగాణలో దాదాపుగా 90% మంది నిరుపేద మహిళలు ఉచిత బస్సు సౌకర్యాన్ని వినియోగించుకుంటున్నారని సంజయ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ శ్రీధర్ యాదవ్, మణి, తదితరులు పాల్గొన్నారు.

## మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా చిలుమల సుహాసిని రెడ్డి.

హర్షం వ్యక్తం చేసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్త.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,అక్టోబర్ 06:



కాంగ్రెస్ పార్టీకి అందిస్తున్న సేవలను గుర్తించి రాష్ట్ర నాయకురాలు అయిన చిలుమల సుహాసిని రెడ్డి ని మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చెర్మెన్ గా రాష్ట్ర ప్రభుత్వం నియమించడం పట్ల మండల పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా హర్షం వ్యక్తం చేశారు. నియామకం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి , కాంగ్రెస్ టైగర్ హనుమంతన్న కి , నియోజవర్గం ఇంచార్జ్ ఆవుల రాజ రెడ్డి కి డిసిసి అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ కి కృతజ్ఞతలు తెలియజేస్తూ పోరాట పటిమగల సుహాసిని రెడ్డి హయాంలో పార్టీ మరింత అభివృద్ధి జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా జోగు అంజయ్య నియామకం

యాదాద్రి భువనగిరి అక్టోబర్ 6 ప్రజా గొంతుక ప్రతినిధి



యాదాద్రి భువనగిరి జిల్లాలోని వలిగొండ మండలం గొలేనేపల్లి గ్రామానికి చెందిన. జోగు అంజయ్య ను తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్.నియమించడం జరిగింది. ఈ సందర్భంగా జోగు అంజయ్య మాట్లాడుతూ నా నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ రాష్ట్ర కమిటీకి కృతజ్ఞత తెలిపారు

## 149 వారాలుగా నిరంతరం ఆదివాసుల ఆకలి తీరుస్తున్న లయన్ నీలి ప్రకాష్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ చర్ల మండలం




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం మీకోసం మేమున్నాం టీం నిర్వహిస్తున్న వారాంతపు ప్రతీ ఆదివారం అన్నదానం కార్యక్రమంలో భాగంగా కీర్తిశేషులు ముక్కాల శ్రీను వర్థంతి సందర్భంగా వారి మేనల్లుడు కొయ్యల సతీష్. కుటుంబ సభ్యుల వితరణతో చర్ల గాంధీ బొమ్మ సెంటర్ వద్ద సుమారు 200 మందికి ఉచితంగా భోజనాలు పెట్టడం జరిగింది. పేదవారికి ఈ విధంగా అన్నదానం చేయడం ఎంతో పుణ్యకార్యమని, ప్రతీ ఒక్కరూ కూడా ముందుకొచ్చి తమ వంతు సహకరించాలని చైర్మన్ లయన్ నీలి ప్రకాష్ కోరారు. చర్ల బస్టాండ్ సెంటర్ లోని కూరగాయల వ్యాపారి అయిన బళ్లారి రవి అన్నదానం కార్యక్రమంలో ఉచితంగా అరటిపండ్లు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో దొడ్డి సూరిబాబు,రేగల్ల వెంకటరమణ,దొడ్డి రమణారావు, చింతల రాము,భద్రం,పరిశుద్ధం తదితరులు పాల్గొన్నారు..

## ఈటల నోరు అదుపులో పెట్టుకో

జిల్లా కాంగ్రెస్ నాయకులు బుడ్డ బుడ్డ భాగ్యరాజ్, డాక్టర్ అప్సర్, గరిగేనర్సింగరావు.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, అక్టోబర్ 06:



బిజెపి రాష్ట్ర అధ్యక్ష పదవి కోసం ఈటెల రాజేందర్ దిగజారి మాట్లాడుతున్నారని ఆయన నోరు అదుపులో పెట్టుకోవాలని మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు బుడ్డ భాగ్యరాజ్ మండిపడ్డారు దేశంలో నియంతలు ,శాడిస్టులు, సైకోలు ఎవరో దేశ ప్రజలు గ్రహిస్తున్నారన్నారు. 25 రోజుల్లో 18 వేలకోట్ల రుణమాఫీ చేసిన సీఎం రేవంత్ రెడ్డిని సైకో అంటే అన్నం పెట్టే రైతులను గాలికి వదిలేసి పెట్టుబడిదారులకు పట్టం కడుతున్న మోదీని ఏమని పిలవాలో ఈటెల రాజేందర్ చెప్పాలన్నారు గుజరాత్ సబర్మతి రివర్ ఫ్రంట్ లో ఇండ్లు కోల్పోయిన 1000 కుటుంబాలకు పునరావాసం కల్పించకుండా బిజెపి సర్కార్ గాలికి వదిలేసింది నిజం కాదా అని ప్రశ్నించారు ఈటల రాజేందర్ చౌకబారు విమర్శలతో తన స్థాయిని తగ్గించుకోవద్దని మెదక్ జిల్లా కాంగ్రెస్ నాయకులు బుడ్డ భాగ్యరాజ్ హితవు పలికారు.

# దుర్గామాతకు ప్రత్యేక పూజలు చేసిన సునితా లక్ష్మారెడ్డి.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,అక్టోబర్ 06:



మెదక్ జిల్లా. శివంపేట మండలం,పిల్లుట్ల దుర్గామాతకు ప్రత్యేక పూజలు చేసి ఈరోజు పిలుట్ల గ్రామంలో దుర్గామాత సమీపంలో శివపార్వతుల కళ్యాణం కు హాజరైన నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి, మండల తాజా మాజీ జడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రాజా రమణ గౌడ్,జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ చంద్ర గౌడ్, జిల్లా జెడ్పి కోఆప్షన్ సభ్యులు మన్సూర్, పిల్లుట్ల తెరాస నాయకుడు నాయిని దామోదర్ రెడ్డి, పిల్లుట్ల గ్రామ కమిటీ వైస్ ప్రెసిడెంట్ పిల్లి శివకుమార్, దుర్గామాత సాములు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.పిల్లుట్ల తాజా మాజీ సర్పంచ్ పెద్దపులి రవి,పిల్లుట్ల గ్రామస్తులు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

# నేడు జిల్లాకి మంత్రి కొండా సురేఖ పర్యటన

కలెక్టర్ బాదావత్ సంతోష్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-



రాష్ట్ర పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ సోమవారం నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గంలో పర్యటించనున్నారని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు.నేడు ఉదయం 12:00 గంటలకు హైదరాబాద్ బేగంపేట్ ఎయిర్ పోర్ట్ నుండి ప్రత్యేక హెలికాప్టర్లు బయలుదేరి 12 :50 గంటలకు అచ్చంపేట పట్టణంలోని ఎన్టీఆర్ స్టేడియానికి చేరుకుంటారు. అనంతరం రోడ్డు మార్గాన ఉమామహేశ్వర దేవస్థానాన్ని చేరుకొని ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొంటారు.అక్కడి నుండి రోడ్డు మార్గాన అచ్చంపేటకు చేరుకొని భోజనానంతరం అచ్చంపేట పట్టణంలో ఏర్పాటు చేసిన వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో అచ్చంపేట శాసన సభ్యులు డాక్టర్ వంశీకృష్ణ తో కలిసి పాల్గొని, సాయంత్రం 4:20 గంటలకు హెలికాప్టర్ ద్వారా తిరిగి మెదక్ జిల్లా పర్యటనకు బయలుదేరి వెళ్తారని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

# జిల్లాఆర్యవైశ్యసంఘంలోప్రమాణ స్వీకారంమహోత్సవం

ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి



వరంగల్ జిల్లా నెక్కొండ మండలం రాష్ట్ర ఆర్యవైశ్య సంగం పిలుపుమేరకు జిల్లా ఉపాధ్యక్షుడిగా గోరంటల వెంకటనారాయణ, జిల్లా కార్యదర్శిగా, దేసు లక్ష్మణ్ , ఆదివారం ప్రమాణస్వీకారం చేశారు ఈ ప్రమాణస్వీకారాన్ని రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ , జిల్లా అధ్యక్షులు దుబ్బ శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శి వంగేటి అశోక్, ల సమక్షంలో వారిచేత ప్రమాణ స్వీకారం చేశారు ప్రమాణస్వీకారం అనంతరం విలేకరులతో గోరంటల వెంకటనారాయణ, దేసు లక్ష్మణ్ , మాట్లాడుతూ మా నియమాకానికి మండలం నుండి సహకరించిన పిఎసిఎస్ చైర్మన్ మారం రాము, మండల ఆర్యవైశ్యులకు కృతజ్ఞతలు తెలిపారు ఆర్యవైశ్య అభ్యున్నతి కోసం శక్తి వంచన లేకుండా తమ వంతుగా కృషి చేస్తామని, హిందూ ధర్మాన్ని ,సనాతన ధర్మాన్ని ఆర్యవైశ్య ధర్మాన్ని కాపాడడం కోసం నిరంతరం కృషి చేస్తామని తెలిపారు

# అన్నప్రాసన వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే

# డాక్టర్ తెల్లం వెంకట్రావు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం మండలంలో జెట్టి శ్రీకాంత్ - సాహితి కుమారుడు చి,,జెస్విత అన్నప్రాసన వేడుకలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు అన్నెం సత్యనారాయణ మూర్తి, వంశీకృష్ణ, మొతుకురి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగులకు ఉపాధి కల్పనే లక్ష్యంగా పనిచేస్తా

యువతకు ఉచిత కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేస్తా

అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత, ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి

జమ్మికుంట లో పట్టభద్రులతో సమావేశం

ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్



రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో తనను గెలిపిస్తే పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ డాక్టర్ వి. నరేందర్ రెడ్డి పేర్కొన్నారు..ఆదివారం జమ్మికుంట మండల కేంద్రంలోని సాహితి జూనియర్ కాలేజ్ లో ఏర్పాటు చేసిన పట్టభద్రుల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు...ఓటరు నమోదు పై అవగాహన కల్పించారు రానన్న పట్టభద్రుల ఎన్నికల్లో తనకు మద్దతు పలుకాలని కోరారు... ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన ఎమ్మెల్సీ పరిధిలోని 4 ఉమ్మడి జిల్లా కేంద్రంలో యువతకు తన సొంత ఖర్చుతో ఒక వృత్తి నైపుణ్య కేంద్రం తో పాటు పోటీ పరీక్షలకు సిదమవుతూన్న వారికి ఉచిత శిక్షణతో పాటు లైబ్రరీ కృషిచేస్తానని అన్నారు..చదువుకున్న ప్రతి- ఒక్కరికి ఉద్యోగ భద్రత కల్పించాల్సిన బాధ్యత తనపై ఉందని, నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పన లక్ష్యంగా ప్రతి ఒక్కరికి బాసటగా నిలిచి వారి పక్షాన పోరాడుతానని అన్నారు...రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాల లోని ఉపాధ్యాయులకు మినిమం టైం స్కేల్ ( ఎంటిఎస్)అమలుచేసి వేతనాలు ఇవ్వాలని ఉపాధ్యాయుల డిమాండ్ ఉందని ..వారి సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు..ఉపాధ్యాయుల ప్రధాన డిమాండ్ అయిన పిఆర్సి అమలు ,డిఏ పెంపు ,ఇళ్ల స్థలాల కేటాయింపు వంటి సమస్యల సమస్యలపై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానన్నారు.

# ఆకాశవాణి వ్యాఖ్యాతల సంఘం “నూతనకమిటీ ఎన్నిక”

రెండోసారి అధ్యక్ష, కార్యదర్శులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన డాక్టర్ మోటె చిరంజీవి, అర్షం సదానందం

వరంగల్, అక్టోబర్ 06 (ప్రజా గొంతుక):



ఆకాశవాణి వరంగల్ జిల్లా వ్యాఖ్యాతల నూతన సంఘాన్ని అదివారం హనుమకొండలోని పబ్లిక్ గార్డెన్ లో గల నేరెళ్ల వేణుమాధవ్ కళా ప్రాంగణంలో ఎన్నుకున్నారు. ఎన్నికల పరిశీలకులుగా డాక్టర్ పసుల ఎల్లయ్య వ్యవహరించగా నూతన అధ్యక్షుడిగా డాక్టర్ మోటె చిరంజీవి, ప్రధాన కార్యదర్శిగా అర్షం సదానందం, కోశాధికారిగా డా. పి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడిగా గాదె శ్యామ్, బి చైతన్య, సి స్వప్న, సహాయ కార్యదర్శులుగా ఎం స్రవంతి, కే రామకృష్ణ చారి, గౌరవ అధ్యక్షుడిగా పల్లె నాగేశ్వరరావు, గౌరవ సలహాదారులుగా డాక్టర్ పి ఎల్లయ్య, డాక్టర్ మగ్దూం, వాణి శ్రీ, కృష్ణ, డా. డి చంద్రశేఖర్ రావు, ప్రచార కార్యదర్శులుగా సందెల కిషోర్, గడ్డం శోభారాణి, సాంస్కృతిక కార్యదర్శులుగా బి సుమలత, జె శ్రీనివాస్, సమన్వయకర్తలుగా కే భాగ్య, జీ వాణి, కార్యవర్గ సభ్యులుగా డా. ఎం శ్యామల, జి స్వాతి, సంధ్యారాణి, సతీష్ లు ఎన్నికయ్యారు. రెండవసారి ఏకగ్రీవంగా అధ్యక్షుడిగా డాక్టర్ మోటె చిరంజీవి, ప్రధాన కార్యదర్శిగా అర్షం సదానందం ఎంపికైనందుకు అసోసియేషన్ బాధ్యులు అభినందనలు తెలిపారు.

# బేతిగల్ లో అక్రమంగా చెరువు కట్టపై చెట్ల తొలగింపు.

## ఆందోళన వ్యక్తపరుస్తున్న గ్రామస్తులు...

## ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్





వీణవంక మండలం బేతిగల్ గ్రామంలో ప్రకృతి విధ్వంసం సృష్టించారు. ఒకవైపు ఎంతో ప్రతిష్టాత్మకంగా పర్యావరణ సమతుల్యానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వనమహోత్సవ కార్యక్రమంలో గ్రామ గ్రామాన నర్సరీ ఏర్పాటు చేసి, బృహత్తరమైన చెట్ల పెంపకాన్ని చేపడుతుంటే, బేతిగల్ గ్రామంలో మాత్రం గ్రామపంచాయతీ అధికారులు ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తూ, పై అధికారులకు తెలియకుండా, మూకుమ్మడిగా ఊర చెరువు కట్ట పైనున్న చెట్లను తొలగించి, సొమ్ము చేసుకుంటున్నాడు.గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం... శనివారం గుట్టు చప్పుడు కాకుండా చెట్లను తొలగించి, ట్రాక్టర్ సహాయంతో ఒక లోడును తరలించగా, ఆదివారం కూడా ట్రాక్టర్లో అక్రమంగా లోడ్ చేయగా, గ్రామస్తులు విషయాన్నీ , జిల్లా నీటిపారుదల శాఖ డి ఈ ఈ రవీందర్ కి సమాచారం అందించారు. వెంటనే స్పందించిన అయన ఇరిగేషన్ సంబంధించిన ముగ్గురు లష్కర్ లను పంపించగా అప్పటికే కింద కలపను అన్లోడ్ చేసి పరారయ్యాడు. అయితే కారోబార్ దగ్గర ఉండి కలపను నరికివేయించడంపై సర్వత్ర విమర్శలు నెలకొన్నాయి. ఈ తతంగమంతా స్పెషల్ ఆఫీసర్ తెలువకుండా చేయడంపై స్పెషల్ అఫిసర్ కరణ్ కుమార్ సైతం ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. కలప నరికివేతకు భారీ మొత్తం లో చేతులు మారినట్లుగా ప్రచారం జరుగుతుంది. అయితే మండలంలోని గ్రామాలలో చెరువు కట్టలపై ఉన్న చెట్లను నిబంధనలకు విరుద్ధంగా, ఎవరైనా వ్యక్తులు తొలగించినట్లయితే, వారిపై చట్టరిత్య చర్ల తీసుకోబడతాయని, డి ఈ హెచ్చరించారు. సోమవారం బేతిగల్ లో క్షేత్ర స్థాయి లో విచారణ జరిపూతమని తెలిపారు.

# చిన్న కొండూరు లో సిపిఐ (ఎం)18వ మహాసభ

## ప్రజలకు ఇచ్చిన హామీలను అమలుపరచాలి

## / సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జాంగిర్

## ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు చిన్న కొండూరు గ్రామ శాఖ ఆధ్వర్యంలో 18వ మహాసభ చింతల సుదర్శన్ అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జాంగిర్ మాట్లాడుతూ. నేడు తెలంగాణ రాష్ట్రంలో ఆసరా పింఛన్లు , రేషన్ కార్డులు, వృద్ధాప్య పింఛన్లు 4000 ఉన్న పింఛన్ 6000 చేస్తామని కాంగ్రెస్ పార్టీ ప్రజలకు హామీలు ఇచ్చారు ఈరోజు ఆ హామీల పూసే లేక పాయే తెలంగాణ రాష్ట్రంలో ఆసరా పింఛన్లు రాక ఎంతోమంది పేద మధ్యతరగతి కుటుంబాలను మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. పలు హామీలు ఇచ్చారు.కానీ నేటికీ అమలు చేయలేని పరిస్థితి వెంటనే ప్రజలకు ఇచ్చిన హామీలను పరిష్కరించాలని పరిష్కరించని ఎడల పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి మాటూరి బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి ,జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా, మండల కార్యదర్శి గంగాదేవి సైదులు,మండల కమిటీ సభ్యులు ఆదిమూలనందీశ్వర్ ,బోయ యాదయ్య కొండ శ్రీశైలం, జెక్కిడి రాంరెడ్డి, ఎలక రాజు యాదగిరి, చింతపల్లి నరసింహారెడ్డి, గడగోట్టి జంగయ్య, తూర్పునూరు జంగయ్య, చీమకుండ్ల శ్రీరాములు చెరుకు రమేష్ ఎస్.కె ఇబ్రహీం, గరెస్ నరసింహ తిగుళ్ల మల్లయ్య, తిగుల్ల రమేష్ రాపోతు పద్మ అవనగంటి యాదమ్మ మాంద్ర కోటయ్య గర్నే లింగస్వామి పొట్ట సాయి నత్తి నరేష్ చెక్క శ్రీను తిగుళ్ల శ్రీను పాల్గొనడం జరిగింది

## గ్రామాల్లో జోరుగా సభ్యత్వ నమోదు కార్యక్రమం

ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్



భారతీయ జనతా పార్టీ బిజెపి ఆన్లైన్ సభ్యత్వం స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా మాచినపల్లి గ్రామంలోని 191, 192 ,193 పోలింగ్ బూతుల్లో శక్తి కేంద్ర ఇన్చార్జి దొంతరవీణ రమేష్ ఆధ్వర్యంలో నాయకులు బండారి తిరుపతి యాదవ్, పోలింగ్ అధ్యక్షులు పొలసాని సంపత్ రావు , సాంబమూర్తి, గాండ్ల శ్రీనివాస్, ఇంటింటా తిరుగుతూ సభ్యత్వాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పర్యటనలో భాగంగా బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ మాడ గౌతమ్ రెడ్డి, సభ్యత్వం కోఆర్డినేటర్ ఆకుల రాజేందర్ , మరియు నాయకులు అప్పని రాజు, ఇటుకల రవి , బండారి బాలు తదితరులు పాల్గొన్నారు.

## హామీలు నెరవేర్చడంలో కాంగ్రెస్ విఫలం.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, అక్టోబర్ 06:



కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని నర్సాపూర్ శాసనసభ్యురాలు వాకిటి సునీత లక్ష్మారెడ్డి విమర్శించారు. నర్సాపూర్లో ఆమె మీడియా సమావేశం నిర్వహించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం మహిళలకు బతుకమ్మ పండుగ సందర్భంగా చీరలు పంపిణీ చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం రెండు చీరలు పంపిణీ చేస్తామని ప్రకటించి,మాట మార్చిందని, మహిళలకు 500 రూపాయలు బతుకమ్మ పండుగకు ఇస్తానన్న కాంగ్రెస్ ప్రభుత్వం చేతులెత్తేసిందని సునితా లక్ష్మారెడ్డి విమర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జడ్పీ మాజీ కో ఆప్షన్ సభ్యులు మన్సూర్, జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ దొంతి చంద్ర గౌడ్, యాద గౌడ్, ప్రభాకర్ రెడ్డి, నర్సాపూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సు ఎక్కిన ఎమ్మెల్యే రాజ గోపాల్ రెడ్డి

ప్రజా గొంతుకు న్యూస్/ చౌటుప్పల్



మునుగోడు నియోజకవర్గ కేంద్రంలోని పలు వీధుల్లో అభివృద్ధి పనుల పరిశీలనలో భాగంగా మునుగోడు బస్ స్టేషన్ సందర్శించారు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అప్పుడే చౌటుప్పల్ నుండి మునుగోడు వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సు మునుగోడు బస్టాండ్ కి రావడంతో ఆర్టీసీ బస్సు ఎక్కి మహిళలను పలకరించారు. మహిళలకు ఉచిత బస్ ప్రయాణం ఎలా ఉందని కాసేపు ముచ్చటించారు. ప్రతిరోజు ఎంతమంది మహిళలు ప్రయాణం చేస్తున్నారని డ్రైవర్ ని అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా బస్సులో ప్రయాణిస్తున్న ప్రయాణికుల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.

## అమ్మవారి మండపాన్ని 45 లక్షల రూపాయల నోట్లతో అలంకరణ

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



యాదాద్రి భువనగిరి జిల్లా,చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆదివారం నాడు దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ధనలక్ష్మి అవతారంలో అమ్మవారు కనిపించారు. ఆర్యవైశ్య సంఘం భక్తులు ఆదివారం నాడు అమ్మవారి మండపాన్ని 45 లక్షల రూపాయల నోట్లతో అలంకరించారు. ధనలక్ష్మి అవతారంలో ఉన్న దుర్గామాత అమ్మవారిని చూడడానికి మున్సిపల్ కేంద్రంలోని భక్తులందరూ వచ్చి అమ్మవారిని చూచి వెళు న్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు కాంసెట్ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## చెరువులో గుర్తు తెలియని మృతదేహం లభ్యం

ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్



ఇల్లందకుంట మండలం బూజునూరు గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామస్తుల, పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు బతుకమ్మ కుంట సమీపంలో వెళు ండగా గుర్తు తెలియని మృతదేహం నీటిలో తేలియాడుతూ కనిపించింది. ఈ విషయాన్ని పోలీసులకు సమాచారం అందించగా, మృతదేహాన్ని బయటకు తీసి జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతదేహం ఆనవాళ్లను చూస్తుంటే, రెండు, మూడు రోజుల క్రితమే చెరువులో పడి మృతి చెందినట్లుగా భావిస్తున్నారు. కాగా గుర్తు తెలియని మృతదేహం పై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ప్రమాదవశాత్తు జరిగిందా, ఎవరైనా హత్య చేసి చెరువులో పడవేశారా అనే చర్చ కొనసాగుతోంది. కాగా మృతిని వయస్సు 35-45 మధ్య ఉంటుందని, చామన చాయ రంగులో ఉందని, కుడి చేతికి స్టీల్ కడెం, బ్లూ కలర్ ఫుల్ టీ షర్ట్ ధరించి ఉన్నాడని ఇల్లందకుంట ఎస్ఐ రాజ్ కుమార్ తెలిపారు. మృతుని వివరాలు తెలిస్తే 8712670778 నంబర్ కు సమాచారం ఇవ్వాలని పేర్కొన్నారు.

## శివంపేటమండలంలోబిజెపిసభ్యత్వ నమోదు ప్రారంభం.

మండల బిజెపి పార్టీ ప్రధాన కార్యదర్శి అశోక్ సాదుల ఆధ్వర్యంలో,

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, అక్టోబర్ 06:



మెదక్ జిల్లా. శివంపేట మండలం పాంబండ గ్రామంలో ఆదివారం బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని బిజెపి మండల పార్టీ ప్రధాన కార్యదర్శి అశోక్ సాదుల ప్రారంభించారు. గ్రామంలోని కార్యకర్తలకు సభ్యత్వ నమోదు పత్రాలను అందజేశారు. బిజెపి బలోపేతం కోసం గ్రామ గ్రామాన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ముమ్మరంగా నిర్వహిస్తామని అశోక్ సాదుల తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను గ్రామ గ్రామాన ప్రజల్లోకి తీసుకెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు కల్వకుర్తిలో మంత్రి పోంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటన

జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-



రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సోమవారం నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి నియోజకవర్గంలో పర్యటించనున్నట్లు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు. సోమవారం మధ్యాహ్నం 2 గంటలకు హైదరాబాద్ నుండి బయలుదేరి 3 గంటలకు కల్వకుర్తి నియోజకవర్గంలోని కడ్తాల్ మండల కేంద్రానికి చేరుకుంటారని, అక్కడి నుండి 3:30 గంటలకు నాగర్ కర్నూల్ జిల్లా వెల్దండ మండల కేంద్రంలో సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాల అదనపు తరగతి గదుల శంకుస్థాపన పనులను ప్రారంభిస్తారని తెలిపారు. సాయంత్రం 4 గంటల నుంచి 5:30 గంటల వరకు కల్వకుర్తి పట్టణంలో ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీతో పాటు కల్వకుర్తి పట్టణంలోని సిసి రోడ్లు, మున్సిపల్ అభివృద్ధి పనులు, జూనియర్ కళాశాల, కేజీబీవీని ఇంటర్ స్థాయికి పెంపు, అదనపు తరగతి గదుల శంకుస్థాపన పనుల్లో స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డితో కలిసి పాల్గొంటారని ఆయన తెలిపారు. అనంతరం అక్కడి నుండి బయలుదేరి సాయంత్రం 5:45 గంటలకు కల్వకుర్తి మండలంలోని గుండూర్ చేరుకొని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి, అమ్మ ఆదర్శ పాఠశాల పనులను ప్రారంభించి, అనంతరం సాయంత్రం 6:00 గంటలకు తిరిగి హైదరాబాద్ వెళ్తారని కలెక్టర్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు.

## ఎమ్మెల్యే మురళి నాయక్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన చిలువేరు సమ్మయ్య గౌడ్

ఎమ్మెల్యే పుట్టినరోజును పురస్కరించుకొని రక్తదానం చేసిన చిలువేరు సమ్మి గౌడ్

ప్రజా గొంతుక/ మహబూబాబాద్/ అక్టోబర్ /6





ఆదివారం మహబూబాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మహబూబాబాద్ శాసనసభ్యులు %ణతీ%.మురళీనాయక్ జన్మదిన వేడుకల్లో భాగంగా కేసముద్రం కాంగ్రెస్ మండల నాయకులు, గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ ఎమ్మెల్యే మురళి నాయక్ కు గజమాల వేసి శాలువాతో సత్కరించి,ఇలాంటి పుట్టినరోజులు నిండు నూరేళ్లు జరుపుకోవాలని,వారు సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో ఉన్నతమైన పదవులను అవరోధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ మురళి నాయక్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు..అనంతరం మురళి నాయక్ పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటుచేసిన రక్తదానం శిబిరంలో సమ్మయ్య గౌడ్, గోపాల శ్రీనివాస్ రెడ్డి పాల్గొని రక్తదానం చేయడం జరిగింది.. ఈ కార్యక్రమంలో ఎర్రం శెట్టి అశోక్,గాజుల రవి,గోపాల శ్రీనివాస్ రెడ్డి,కొండేటి కళాధర్, పబ్బతి సారంగం, వాంకుడోత్ రాజా, పబ్బతి ప్రశాంత్ గౌడ్, భాను,పూస క్రాంతి, అనీల్, ప్రశాంత్ . సాయి తదితరులు పాల్గొన్నారు

# వనం కట్ట మైసమ్మ తల్లి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న

కేశంపేట మండల మాజీ జడ్పీటీసీ తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి

ప్రజా గొంతుక,/, రంగా రెడ్డి బ్యూరో

షాద్ నగర్ నియోజకవర్గం లోని సంగెం గ్రామంలో వనం కట్ట మైసమ్మ తల్లి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న కేశంపేట మండల మాజీ జడ్పీటీసీ తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి,ఈ సందర్భంగా వారు భక్తులను ఉద్దేశించి ప్రసంగిస్తూ..ప్రజలందరూ భక్తి భావాన్ని పెంపొందించుకోవాలి అని ప్రతిఒక్కరూ ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలి అని అన్నారు.గ్రామ ప్రజా అందరికీ అమ్మవారి సంపూర్ణ అనుగ్రహం సిద్ధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు



# 102 ప్రభుత్వ వాహనంలో టేకు కలప రవాణా

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాదుమ్ముగూడెం మండలం జిన్నెలగూడెం గ్రామం నుంచి 102 ప్రభుత్వ వాహనంలో భద్రాచలం తరలిస్తున్న టేకు దిమ్మలను దుమ్ముగూడెం మండలం ములకపాడు వద్ద పట్టుకున్న అటవీశాఖ అధికారులు. ప్రభుత్వ వాహనాన్ని వదిలిపెట్టని టేకు దొంగలు.1 లక్ష విలువ గల 7 టేకు దిమ్మలను పట్టుకొని భద్రాచలం కలప డిపోకి తరలించిన అధికారులు. 102 వాహనంలో దిమ్మలు తరలిస్తున్న 102 డ్రైవర్ నవీన్ పరారీలో ఉండగా దిమ్మల తరలిస్తున్న మరో ఇద్దరిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్న దుమ్ముగూడెం అటవీ అధికారులు.



# శ్రీ దేవీ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అన్నదాన కార్యక్రమం.

అన్నదాత: పైనం నందు కుటుంబ సభ్యులు.
ముఖ్య అతిథిగా హాజరై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన మహేష్ గుప్తా.



మెదక్ జిల్లా. శివంపేట మండల కేంద్రంలోని శ్రీ కోదండ రామాలయం దేవాలయంలో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటుచేసిన దుర్గ భవాని మాత యువసేన ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించిన శివంపేట గ్రామ వాస్తవ్యులు పైనం నందు కుటుంబ సభ్యులు. అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన శివంపేట మండల తాజా మాజీ జెడ్పిటిసి ప్రముఖ సంఘ సేవకులు పబ్బ మహేష్ గుప్తా, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యల్లో హాజరై అమ్మవారిని దర్శించుకొని అన్న ప్రసాదాన్ని స్వీకరించడం జరిగింది.

# శ్రీ లలితా త్రిపురసుందరి దేవీ అవతారం

రాష్ట్ర రెస్టారెంట్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గండోళ్ల దామోదర్ గౌడ్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-



శ్రీ ఆంజనేయ అయ్యప్ప స్వామి దేవాలయంలో అంజనీమాత సేవాసమితి ఆధ్వర్యంలో జరుగుతున్న శ్రీ దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆదివారం శ్రీ లలితా త్రిపురసుందరి దేవీ అవతారం ఎత్తిన సందర్భంగా బీజేపీ రాష్ట్ర నాయకులు మండికారి బాలాజీ దంపతులు ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆహ్వానితులుగా రాష్ట్ర రెస్టారెంట్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గండోళ్ల దామోదర్ గౌడ్ శ్రీ ఆంజనేయ అయ్యప్ప స్వామి దేవాలయంలో అమ్మవారి ఉత్సవాలు ఘనంగా జరుపుకున్నారు. దేవాలయంలో ప్రతిరోజూ అన్నదాన కార్యక్రమం జరుగుతుందని బీజేపీ రాష్ట్ర నాయకులు మండికారి బాలాజీ అన్నారు.సాయంత్రం సమయంలో మహిళలు బతుకమ్మ ఆటలతో అలరిస్తున్నారని అయన అన్నారు. ఈ కార్యక్రమంలో అంజనీమాత సేవాసమితి అధ్యక్షులు రాజపుత్ర సునీతాబాయి,ఉపాధ్యక్షులు శివ్వా కృష్ణవేణి,కోశాధికారి ఓబులశెట్టి హేమలత,సంగీతాబాయి,సంధ్యా, భూపని చంద్రకళ,మంగమ్మ,గోరక్షా ప్రముఖ్ రంగినేని రవీందర్,కన్నోజు ప్రమోద్ ప్రసాద్, నవరాత్రి ఉత్సవాల కన్వీనర్ బీసం ఆంజనేయులు, అంజనీమాత సభ్యులు కన్నోజు ప్రతిమ,బీసం అశ్విని,వైష్ణవి,మంజుల, లతా రెడ్డి,కవిత తదితరులు పాల్గొన్నారు.

# జోగు అంజయ్య నియామకం తెలంగాణ ఉద్యమకారుడికి దక్కిన గౌరవం

**ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్**

యాదాద్రి భువనగిరి జిల్లాలోని వలిగొండ మండలం గొలేనేపల్లిగ్రామానికి చెందిన. జోగు అంజయ్య ను తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్.నియమించడం తెలంగాణ ఉద్యమకారులకు దక్కిన గౌరవమని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు గట్టుసుధాకర్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంజయ్య నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ రాష్ట్ర కమిటీకి కృతజ్ఞత తెలిపారు. అదేవిధంగా జోగు అంజయ్య కు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో తెలంగాణ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు ఎండి ఖలీల్ ఈపూర్ శేఖర్ కోయిగూర బాబు చీమకండ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# మంచిర్యాల న్యాయస్థానంలో బతుకమ్మ సంబరాలు

//ప్రజాగొంతుక న్యూస్ //ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా క్రైమ్ ప్రతినిధి // అక్టోబర్ 6//





మంచిర్యాల న్యాయస్థానం ఆవరణలో శుక్రవారం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనముగా బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంనకు ముఖ్య అతిధులుగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి సత్తయ్య, జిల్లా లీగల్ సెల్ అథారిటీ సెక్రటరీ, సీనియర్ అడిషనల్ సివిల్ జడ్జి అర్పిత మారం రెడ్డి మరియు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి సంపత్ లు పాల్గొని వివిధ రకాల పుష్పాలతో పేర్చిన బతుకమ్మలకు పూజ చేసి, కొబ్బరి కాయలు కొట్టి బతుకమ్మ వేడుకలు ప్రారంభించారు. మహిళ న్యాయమూర్తి, మహిళా న్యాయవాదులు మరియు కోర్ట్ మహిళా సిబ్బంది ఎంతో భక్తితో శ్రద్ధ లతో ఎంతో హుషారుగా అట పాటలు పాడుతూ బతుకమ్మ సంబరాలులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బండవరం జగన్, ప్రధాన కార్యదర్శి కే మురళి కృష్ణ, వైస్ ప్రెసిడెంట్ గంగయ్య, కోశాధికారి శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీ కనకయ్య, లైబ్రరీ సెక్రటరీ గురవయ్య, మహిళ కార్యదర్శి నీరటి రాధిక, పిపి సురేందర్ ఉపాధ్యాయ న్యాయవాదులు కర్రే లచ్చన్న, రంగు మల్లేష్, సుంకర భుజంగరావు, ఆర్ఆర్ రాములు, దొడ్డి తిరుపతి, కొట్టే తిరుపతి, గోపతి రవి, గడప ఉమేష్, పూదరి రమేష్, సెల్వ రాజు, ఉప్పరి సాగర్, బీమా రంజిత్, పెసర శ్రీకాంత్, శేఖర్, కార్తీక్, రమణ రెడ్డి, నరేందర్ మరియు మహిళ న్యాయవాదులు కే సత్య శ్రీలత, జి శైలజ, మంజుల, సువర్ణ, సుమలత, సమతరాణి, శృతి, సింధు, హైమావతి, భవాని, పల్లవి,. రజిత, శ్రీవాణి, సంధ్య, లావణ్య, మమత, మౌనిక, చందన ఇంకా ఈ కార్యక్రమంలో తదితర న్యాయవాదులు మరియు కోర్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

# దైవ చింతనతో మానసిక ప్రశాంతత

దేవి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా హనుమాన్ దేవాలయ కాలనీ యువత అమ్మవారి మాలధారణ స్వీకరించారు కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):



వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో హనుమాన్ దేవాలయ కాలనీ యువత దేవి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని భక్తి శ్రద్దలతో అమ్మవారి మాలధారణ స్వీకరించారు.తొమ్మిది రోజుల పాటు నిష్ఠ నియమాలతో అమ్మవారి నామ స్మరణతో గడపడం సంతోషం కలిగించిందని అమ్మవారి మాలధారణ యువత పేర్కొన్నారు.అదేవిధంగా దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని అన్నారు.దుర్గా దేవి అమ్మవారికి నిత్యం ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు సమర్పించడం జరుగుతుంది.విజవాడ కనక దుర్గమ్మ అమ్మవారి ఆశీర్వాదంతో గ్రామంలోనీ ప్రజలంతా సుఖ సంతోషాలతో,సంపూర్ణ ఆయురారోగ్యాలతో జీవించాలని వారు కోరినారు.

# చిన్నారుల చిత్రకళా ప్రతిభకు పట్టం కట్టడమే "సాగంటీస్ ఆర్ట్స్ అకాడమీ స్థాపన"

విజయవంతంగా డ్యూయల్ ఫెస్ట్
సుమారు 60మంది చిన్నారులకు బహుమతులు, సర్టిఫికెట్స్ అందజేసిన సాగంటీస్ ఆర్ట్స్ అకాడమీ డైరెక్టర్ సాగంటి మంజుల

వరంగల్, అక్టోబర్ 06 (ప్రజా గొంతుక):



హనుమకొండ పబ్లిక్ గార్డెన్ లో సాగంటీస్ ఆర్ట్స్ అకాడమీ ప్రతీ నెల నిర్వహించే చిత్రకళా పోటీల్లో భాగంగా ఆదివారం డ్యూయల్ ఫెస్ట్ పేరుతో రెండు పోటీలు నిర్వహించారు. పెయింటింగ్ తో పాటు మట్టి బొమ్మల తయారీని నిర్వహించారు. సుమారు 60మందికి పైగా చిన్నారులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులతో పాటు పాల్గొన్న ప్రతీ ఒక్కరికీ సర్టిఫికెట్లు ఆందజేసారు. అకాడమీ డైరెక్టర్ మంజుల మాట్లాడుతూ.. చిత్రకళా, శిల్పకళా చిన్నారుల ఏకాగ్రతను పెంచుతుందని, వారిలో ఉన్న నైపుణ్యాన్ని తల్లిదండ్రులు గుర్తించి ప్రోత్సహించాలని, అకాడమీ స్థాపించిన ఉద్దేశం కూడా అదే అని తెలిపారు. తమ సంస్థ మూడు సంవత్సరాల నుండి చిన్నారులకు శిక్షణ ఇస్తున్నట్టు తెలిపారు. చిన్నారులు ఈ దసరా సెలవులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మట్టితో చిన్న బొమ్మలు చేసి చిన్నారులు, పెద్దలు మురిసిపోయారు. ఈ కార్యక్రమంలో మంజులతో పాటు సంస్థ సలహాదారుడు నిమ్మల శ్రీనివాస్, ఆర్టిస్ట్ దూడపాక రమేష్, కార్టూనిస్ట్ చంద్ర, సాయి రామ్, సంజన పిల్లలు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

E-Paper.prajagonthukadigital.net
ప్రజా గొంతుక
సబ్ ఎడిటర్ చింతల మధుకృష్ణ డిజిటల్ పత్రిక
సోమవారం 07 అక్టోబర్ 2024

# ప్రపంచ తెలుగు సాహితీ -కళా జాతరకు

## డా.పోతుగంటి వీరాచారికి ఆహ్వానం

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:



అంతర్జాతీయ ప్రమాణాలు కలిగి 28 ప్రపంచ రికార్డులు సాధించిన సాహిత్య,సాంస్కృతిక సామాజిక సేవా సంస్థ, శ్రీ శ్రీ కళా వేదిక ఆధ్వర్యంలో డాక్టర్ కత్తిమండ ప్రతాప్ సారధ్యంలో ఈనెల 19, 20 తేదీలలో ఆంధ్రప్రదేశ్లోని పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలోని బుద్దాల కన్వెన్షన్ హాల్ నందు 24 గంటల పాటు జరిగే ప్రపంచ తెలుగు సాహితీ- కళా జాతర కార్యక్రమానికి పాల్గొనేందుకు శ్రీశ్రీ కళావేదిక తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, సూర్యాపేట జిల్లా అధ్యక్షులు కవి,రచయిత సామాజిక కార్యకర్తడా. పోతుగంటి వీరాచారికి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా వీరాచారి మాట్లాడుతూ మహోత్తరమైన సాహితీ యజ్ఞంలో నన్ను భాగస్వామ్యం చేసినందుకు శ్రీ శ్రీ కళా వేదిక అంతర్జాతీయ కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు.

# సంఘ్ శతజయంతి ఉత్సవాల్లో పాల్గొన్న


బుక్క వేణు గోపాల్, బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి



రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ శత జయంతి ఉత్సవాల్లో భాగంగా శంషాబాద్ నగరంలో పూర్ణ ఘణవేష్ తో పద సంచలన్ లో బుక్క వేణు గోపాల్ పాల్గొనడం జరిగింది.

# ఐడియాథాన్ లో మెరిసిన అనేమోని కృష్ణ, దనరేఖ దంపతులను సన్మానించిన

బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు
పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి
ప్రజా గొంతుక ,/రంగా రెడ్డి బ్యూరో



తెలంగాణ రాష్ట్ర ఆర్థిక సంఘం నిర్వహించిన ఐడియా థాన్లో కేశంపేట్ మండలం చింతకుంట పల్లి గ్రామానికి చెందిన అనేమోని కృష్ణ-దనరేఖ దంపతులు మెరిశారు.వారికి హైదరాబాద్ లోని హరిత ప్లాజాలో శనివారం తెలంగాణ పైనాన్స్ కమిషన్ చైర్మన్, కార్యదర్శి అనేమోని దంపతులకు ప్రశంసాపత్రం అందుకున్న సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి అనేమోని దంపతులను సన్మానించడం జరిగింది.

ఈ కార్యక్రమం లో బిజెపి సీనియర్ నాయకులు ఇస్నాతి శ్రీనివాస్, మోహన్ సింగ్, చేగు సుధాకర్, మహేందర్ రెడ్డి,నరేందర్ రెడ్డి ఉన్నారు.

# ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల వల్ల బీసీలకు తీరని అన్యాయం.

6 శాతం ఉన్నోళ్లకు 10 శాతం రిజర్వేషన్లా.??లి
55% ఉన్నోళ్ళకు 27% రిజర్వేషన్లా ?? ఇదెక్కడి న్యాయం ఖ కట్టెకోలు దీపెందర్.
ప్రజా గొంతుక న్యూస్ నల్గొండ జిల్లా ప్రతినిధి: అక్టోబర్ 06



తెలంగాణ రాష్ట్రంలో ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల అమలు వల్ల బీసీ,ఎస్సీ,ఎస్టీ లకు తీవ్ర అన్యాయం జరుగుతుందని బీసీ యువజన సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టెకోలు దీపెందర్ ఆవేదన వ్యక్తంచేశారు. ఆదివారం నల్గొండ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం సందర్భంగా కట్టెకోలు దీపెందర్ మాట్లాడుతూ గత రెండు రోజుల క్రితం ప్రకటించిన డీఎస్సీ ఫలితాలలో బీసీలకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తంచేశారు. ఈడబ్ల్యూఎస్" అంటే ఉన్నత కులాల్లో ఆర్థిక వెనుకబాటు ఆధారంగా విద్య ఉద్యోగాలలో వీరికి మొత్తంగా ఉద్యోగాలలో 10శాతం రిజర్వేషన్లు ఇస్తున్నారని సమాజంలో 6శాతం ఉన్న వారికి 10శాతం రిజర్వేషన్లు ఇవ్వడం బీసీలను నట్టేట ముంచే చర్య అన్నారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల కారణంగా అర్హత ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు అవకాశాలు కోల్పోతున్నారని ఆగ్రహంవ్యక్తం చేశారు. సమాజంలో 60 శాతానికి పైగా ఉన్న బీసీలకు కేవలం 27 శాతం మాత్రమే రిజర్వేషన్లు కల్పించడం అగ్రవర్ణాల పరిపాలనకు నిదర్శనమన్నారు. ముఖ్యమంత్రి తక్షణమే పున పరిశీలించి తెలంగాణ రాష్ట్రంలో ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల ప్రక్రియను అగ్రవర్ణాల జనాభా శాతంలో ఉన్న సరైన పేదలకె అమలు జరిగేలా ప్రణాళికను సిద్ధం చేసిన తర్వాతే రాష్ట్రంలో ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు అమలుచేయాలని డిమాండ్ చేశారు. మొన్న ఈడబ్ల్యూఎస్ కోటాలో ఉద్యోగాలు పొందిన అభ్యర్థుల ఆదాయ వివరాలపై విచారణ జరిపించి తగుచర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికయినా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బీసీల జనాభా దామాషా ప్రకారం విద్యా ఉద్యోగ రాజకీయ రంగాలలో 60 శాతం రిజర్వేషన్లు ప్రకటించినప్పుడే బీసీలకు న్యాయం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ యలిజాల వెంకటేశ్వర్లు, నియోజకవర్గ అధ్యక్షుడు బోళ్ల నాగరాజు, ఉపాధ్యక్షుడు వనం వెంకటేశ్వర్లు, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# తూరుబాక గ్రామంలోవిద్యుత్ సమస్యను పరిష్కరించాలి

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం:




దుమ్ముగూడెం మండల పరిధిలోని తూరుబాక గ్రామంలో తరచూ విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని, గ్రామంలో విద్యుత్ "లో " వోల్టేజ్ సమస్యను తక్షణమే పరిష్కరించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు విద్యుత్ అధికారులను డిమాండ్ చేశారు. ఆదివారం తూరుబాక గ్రామంలో కామ్రేడ్ బొల్లి. సత్యనారాయణ అధ్యక్షతన 7వ గ్రామశాఖ మహాసభలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిసిబి చైర్మన్ యలమంచిలి రవికుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని సిపిఎం పార్టీ జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం సభను ఉద్దేశించి సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు ప్రసంగిస్తూ తూరుబాక గ్రామంలో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇళ్లను స్థానికంగా అర్హులైన నిరుపేదలకు ఇవ్వాలని ప్రభుత్వ అధికారులను కోరారు. రైతుల పండించిన అన్ని రకాల పంటలకు ప్రభుత్వం గిట్టుబాటు ధరలు కల్పించాలని అన్నారు. అదేవిధంగా తూరుబాక గ్రామంలో సిపిఎం పార్టీకి పూర్వ వైభవం తీసుకురావాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అనంతరం గ్రామ శాఖ కమిటీని ఎన్నుకొని, గ్రామ శాఖ కార్యదర్శిగా బిల్లా ముత్యాలరావును కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు యలమంచి రవికుమార్, మండల కార్యదర్శి కారం పుల్లయ్య, జిల్లా కమిటీ సభ్యులు మర్మం చంద్రయ్య, మండల కార్యదర్శి వర్గ సభ్యులు బోల్లి సూర్యచంద్రరావు, మాజీ శాఖ కార్యదర్శి కుమ్మరికుంట్ల సాంబశివరావు, సీనియర్ నాయకులు బోల్లి నాగేశ్వరరావు, చెల్లికానీ వెంకన్న, సాయిబాబు, నాగిరెడ్డి, వార్డు మెంబర్ కోటా ప్రమీల ,మరో వార్డ్ మెంబర్ కన్నెబోయిన రమణ ,కందుల నరసింహారావు,బోల్లి ఖాదర్ బాబు, అజ్మీర రాము, మాన్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పారశాల కళాశాలలకు అత్యధిక ప్రాధాన్యతే "కాంగ్రెస్ లక్ష్యం"

కోనాయమాకుల ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థినీ విద్యార్థులకు
సొంత ఖర్చులతో యూనిఫామ్ దుస్తులు పంపిణీ చేసిన
పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి
వరంగల్, అక్టోబర్ 06 (ప్రజా గొంతుక):




కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యతను కల్పిస్తుందని పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. శనివారం గీసుగొండ మండలం కోనాయమాకుల ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థినీ విద్యార్థులకు పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాశ్ రెడ్డి తన సొంత ఖర్చులతో యూనిఫామ్ దుస్తులను పంపిణీ చేశారు. అంతకు ముందు విద్యార్థులతో కలిసి బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ పాఠశాల కళాశాలలకు అత్యధిక ప్రాధాన్యతను కల్పిస్తున్నారని, ప్రైవేటు కళాశాలలకు దీటుగా ప్రభుత్వ కళాశాలలు నిలుస్తున్నాయని తెలిపారు. విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యాలను ఎంచుకొని తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల నియోజకవర్గ అధికార ప్రతినిధి చాడ కొమురర రెడ్డి, గీసుకొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుమ్మనపల్లి శ్రీనివాస్, మాజీ ఎంపీపీ భీమగాని సౌజన్య, మాజీ కుడా చైర్మన్ వీరగోని రాజ్ కుమార్, దూల వెంకటేశ్వర్లు, గీసుగొండ గ్రామ పార్టీ అధ్యక్షుడు దౌడు ప్రవీణ్ కుమార్, తాటికొండ నరేందర్, గీసుకొండ మండల నాయకులు శ్రీకాంత్, హలవత్ వీరన్న, మరియు గీసుకొండ మండల ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన డిండి ఎస్ఐ రాజు

ప్రజా గొంతుక ప్రతినిధి, డిండి :



విజయదశమి పండుగ సందర్భంగా మండల కేంద్రంలో గవర్నమెంట్ హాస్పిటల్ వెనకాల క్రికెట్ క్లబ్ ప్రాంగణంలో డిసిసి క్రికెట్ క్లబ్ ఆధ్వర్యంలో వివిధ క్రికెట్ జట్టులకు క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్ఐ రాజు పాల్గొని క్రికెట్ టోర్నమెంట్ను ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో మేము కూడా క్రీడాలలో ఎంతో ఉత్సాహంగా పాల్గొని ఆడే వాళ్ళమని నా చిన్ననాటి బాల్యంలో కూడా ఎంతో ఉత్సాహంగా క్రీడాలలో పాల్గొని మ్యాన్ ఆఫ్ ది సిరీస్ కోసం ఎంతో పాటు పడే వాళ్ళమని క్రీడాలలో ప్రతి ఒక్కరూ ఉత్సాహంగా పాల్గొని రన్నించాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమానికి నన్ను ఆహ్వానించినందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కలీం, వెంకటేష్, కాశన్న, శ్రీనివాస్, కృష్ణ, వెంకటయ్య, రాములు, దినేష్, ఖయ్యూం, జయవర్ధన్, సాయి, తదితరులు పాల్గొన్నారు.

# కొర్స ఎర్ర బుచ్చమ్మ త్యాగాలు మరువలేనివి




ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: దుమ్ముగూడెం ఎంపీటీసీ కొర్స చిలకమ్మ తల్లి అయిన కొర్స ఎర్ర బుచ్చమ్మ త్యాగాలు మరువలేనివని దుమ్ముగూడెం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొమరం దామోదరరావు అన్నారు. 4వ తేదీన మరణించిన ఎర్ర బుచ్చమ్మ కుటుంబాన్ని ఆయన ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించి సిపిఎం పార్టీకి ఆమె చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1988సంలో కీ"శే"కొర్సా చంద్రయ్య దుమ్ముగూడెం గ్రామ పంచాయతీ ప్రెసిడెంట్ గా పనిచేస్తున్న కాలంలో ఇంట్లో పని,అటువ్యవసాయపనులతోపాటు,పార్టీ నాయకులు వస్తే,వారికి బోజనాలు వండివార్చటంలో,అలుపెరుగని త్యాగాలు చేసినవారిలో ఎర్రబుచ్చెమ్మ,రాజమ్మ పాత్ర గర్వించ తగ్గదని, తన మేనమామ కొమరం నాగయ్య, సాహచర్యంతో కమ్యూనిస్టు పార్టీ లో కార్యకర్తగాపనిచేస్తూ, ఫారెస్ట్ వెట్టిచాకిరికీ,కూలీ పోరాటాల్లో,తునికాకు పోరాటాల్లో పాల్గొంటూ,తీరికలేని సమయంలో, చంద్రయ్య భార్యలు, ఎర్రబుచ్చెమ్మ, రాజమ్మ లు,భర్తకు చేదోడు వాదోడుగా పనిచేసేవారు. 1976సం"దేశంలో ఎమర్జెన్సీ సమయంలో ఏ అర్ధరాత్రి పూట అజ్ఞాత వాసంలో కి వెళ్ళిన కమ్యూనిస్టు నాయకులు వస్తారోనని ,,వారికోసం ,,వీళ్ళు అర్ధాకలితో ఉండి,వచ్చిన నాయకులకు, మొక్కజొన్న జావా,,గటక అన్నం ,వడ్డించే వారు.... పరోక్షంగా కమ్యూనిస్టు పార్టీ కి సేవలు అందించారని,, ఎర్రబుచ్చెమ్మ తన సంతానం కమ్యూనిస్టు పార్టీ లో పనిచేసే విధంగా ప్రోత్సాహం అందించారని,వారి కుమార్తె చిలకమ్మా జిల్లాస్థాయి నాయకురాలిగా ఎదిగటానికి తల్లి ప్రోత్సాహం, త్యాగం ఉందని కొనియాడారు.

# అపూర్వ' విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్**



అపురూపమైన ఆ రోజులెంతో అమూల్యమైనవి. 25 వసంతాల వెనుక దాగిన ఆత్మీయత నేడు ఆహ్వానిస్తోంది. స్నేహపరిమళాలతో ఆనందంగా... పసి ప్రాయపు జీవన ఉషోదయపు వాకిళ్ళలో జ్ఞాన బీజాలెన్నో చల్లుతూ అక్షరాల ఆలింగనంతో నిత్యం ప్రకాశించే ఈ జ్యోతులకు కుసుమ వందనాలు. చిన్ననాటి స్నేహితులు.. ఒకేచోట చదువుకుని పదో తరగతి పూర్తయ్యాక కొంత మంది ఉద్యోగాల్లో స్థిరపడగా, మరికొంత మంది వ్యాపారం, ఇతర రంగాల్లో కొనసాగుతున్నారు. ఆదివారం స్థానిక హుజురాబాద్ పట్టణంలోని నవ భారతి విద్యాలయంలో ఘనంగా " పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం" 1998 – 1999 పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం హుజురాబాద్ లో ఘనంగా జరుపుకున్నారు. ఆత్మీయ పలకరింపులు, ఆలింగనాల నడుమ నాటి మధుర స్మృతులను నెమరేసుకున్నారు. తమకు విద్యాబుద్ధులు చెప్పిన నాటి గురువులను పూర్వ విద్యార్థులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం పూర్వ విద్యార్థులు అందరూ ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. వివిధ వృత్తులలో ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాలలో స్థిరపడిన పూర్వ విద్యార్థులు తాము చదువుకున్న పాఠశాలలో కలసి తిరిగి తమ అనుబంధాలను స్మరించుకున్నారు. తమ విద్య, వైవాహిక, ఉద్యోగ జీవిత విశేషాలు కుటుంబ నేపథ్యాల విషయాల గురించి ఒకరికొకరు తమపిల్లలు చదువుల గురించి వివరాలు చెప్పుకుంటూ ఎంతో ఆనందోత్సాహాలతో గడిపారు. ఏ వ్యక్తికైనా తల్లి మొదటి గురువు తదుపరి విద్యను బోధించిన గురువు రెండవ గురువని విద్యార్థులు అన్నారు. నవ మాసాలు మోసి కనిపించినది తల్లి అయితే, భాహ్య ప్రపంచాన్ని గురించి, భాష, భావన, క్రమశిక్షణ, మంచి నడవడిక తెలియజేసేది గురువు. గురువు అనేవాడు సన్మార్గంలో నడిపించేవాడు, గురువే ఆదిమూలమని విద్యార్థులు ఈ సమావేశంలో తెలిపారు. ఈ కార్యక్రమంలో నవ భారతి విద్యాలయం ప్రధానోపాధ్యాయులైన తిప్పర్తి రమణారెడ్డి – వనమాల దంపతులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు ప్రధానోపాధ్యాయ దంపతులను ఘనంగా సన్మానించి సత్కరించారు. అలాగే ప్రధానోపాధ్యాయ దంపతులను ఉపాధ్యాయ బృందం కూడా శాలువాతో సన్మానించి సత్కరించారు. అలాగే విద్యార్థులు కూడా ఉపాధ్యాయ బృందాన్ని ఘనంగా సత్కరించారు. ఈ సభ విజయవంతం కావడానికి విద్యార్థి సాయిరి రవికుమార్ చాలా శ్రమ పడ్డాడని, విద్యార్థిని, విద్యార్థులు ఎక్కడో నలుమూలలగా ఉండే వారిని ఏకీకృతం చేసి వారి సమాచారాన్ని సేకరించి ఒక వేదిక మీద ఏర్పాటుకు కృషి చేసినందుకు ఉపాధ్యాయులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు తిప్పర్తి రమణారెడ్డి, లింగారావు, శ్రీనివాస్ రెడ్డి, మొండయ్య, విడపు శ్రీనివాస్, కామారపు శ్రీనివాస్, డింగరి సుప్రసన్న కుమార్, కుడికాల సురేష్, అజ్మత్ అలీ, మాడిశెట్టి వీరన్న, కేసరి మధుకర్ రావు, రాజిరెడ్డి, సంపత్ రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**బీజేపీ ఎస్టి మోర్చా రాష్ట్ర మహిళా కన్వీనర్ బానోత్ జ్యోతి నాయక్ ఆధ్వర్యంలో**

# సంస్థాగత సభ్యత్వ నమోదు కార్యక్రమం,

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: షేక్ షాకీర్: అక్టోబర్ 06: (జూబ్లీహిల్స్) హైదరాబాద్





బిజెపి ఎస్టి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కళ్యాణ్ నాయక్ ప్రధాన కార్యదర్శి రవి నాయక్ ఆదేశాలమేరకు ఈరోజు సమస్త గత సభ్యత్వ నమోదు కార్యక్రమంలో లంకల దీపక్ రెడ్డి, జూబ్లీహిల్స్ కన్వీనర్ గంగరాజు , లక్ష్మణ్ ,అదేవిధంగా ఎర్రగడ్డ డివిజన్ టీం రాగి సత్యనారాయణ , మహేష్ కుమార్ , రాజు సింగ్, రోహిత్ , రాజ్ కుమార్ ,సుభాష్ , తదితరులు పాల్గొన్నారు. సంస్థాగత సభ్యత్వ నమోదు కార్యక్రమ జూబ్లీహిల్స్ అసెంబ్లీ లో భారీగా నమోదు కార్యక్రమం జరిగింది.

# పర్ణశాల శ్రీ మహాలక్ష్మి అమ్మవారికి ప్రత్యేక పూజలు

**ప్రజా గొంతుక ప్రతినిధి/ దుమ్ముగూడెం:**



పవిత్ర పుణ్యక్షేత్రమైన పర్ణశాల శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానంలో దసరా శరన్నవరాత్రి మహోత్సవముల సందర్భంగా శ్రీ మహాలక్ష్మి అమ్మవారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం నాలుగు గంటలకు అమ్మవారికి ప్రత్యేక కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు. అమ్మవారికి చక్కెర పొంగలి ప్రసాద నివేదన చేసి ఆ ప్రసాదమును భక్తులకు పంపిణీ చేశారు. ఈ కుంకుమార్చన కార్యక్రమంలో ఆలయ అర్చకులు భార్గవాచార్యులు, నరసింహాచార్యులు, శ్రీరంగమ్ వెంకటాచార్యులు, ఆలయ ఇంచార్జి అనిల్ కుమార్ మరియు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం. బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన దీక్ష

ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా







ఆదివారం గోదావరిఖనిలో టిఆర్ఎస్ పార్టీ దాని అనుబంధ సంస్థ తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిరసన దీక్ష చేసినారు అనంతరం వారు మాట్లాడుతూ సింగరేణి ఉద్యోగులకు 2023–2024 సంవత్సరంలో సంస్థ మొత్తంగా రూ.4,701 కోట్ల నికర లాభం ప్రకటించగా.ఇందులో సంస్థ విస్తరణ, పెట్టుబడులకు రూ.2,289 కోట్లు కేటాయించగా మిగిలిన రూ.2,412 కోట్లు,ఇందులో 33% అనగా రూ.796 కోట్లను కార్మికులకు బోనస్ గా ప్రకటించింది కానీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 16.9% మాత్రమే ప్రకటించింది దీని వలన 41,387 మంది సింగరేణి కార్మికులకు తీవ్ర అన్యాయం చేయడం జరిగింది. గత టిఆర్ఎస్ ప్రభుత్వం 2022–2023 సంవత్సరంలో నికర మొత్తం లాభం రూ.2.222 కోట్ల లాభం రాగా ఇందులో 32% రూ.711 కోట్ల రూపాయలను బోనస్ గా ప్రకటించినారు, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఆదేశాల మేరకు 2023–2024 సంవత్సరంలో రూ.4.701 కోట్ల రూపాయల నుండి 33% ఇవ్వాలని డిమాండ్ చేస్తూ గోదావరిఖని లోని తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం ఆఫీస్ నందు నిర్వహించిన నిరసన దీక్షల మాజీ మంత్రివర్యులు కొప్పుల ఈశ్వర్ గ,ఆసిఫాబాద్ శాసనసభ్యురాలు కోవ లక్ష్మి ,చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు రామగుండం మాజీ శాసనసభ్యులు కోరుకంటి చందర్ మంతిని మాజీ శాసనసభ్యులు పుట్ట మధుగారు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూనియన్ నాయకులు, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

# భాగ్యరథి జూనియర్ కళాశాలలో బతుకమ్మ వేడుకలు...

**కుత్బుల్లాపూర్ ప్రజా గొంతుక**



చింతల్ లోని భాగ్యరథి జూనియర్ కళాశాలలో ఐదవ రోజున బతుకమ్మ వేడుకను జరుపుకున్నారు.విద్యార్థులు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి అలరించారు.ఆటపాటలతో సాంప్రదాయ వేషాధారణతో బతుకమ్మల చుట్టూ తిరుగుతూ గౌరీదేవిని పూజించారు.విద్యార్థులు బతుకమ్మలను నిమజ్జనం చేసి ఒకరినొకరు తాము తెచ్చుకున్న సద్దులను పంచుకున్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు ఎన్. వెంకట్ రెడ్డి, సిహెచ్.గోవిందరెడ్డి, జి.రమేష్ బాబు, కె. రామకృష్ణ , ఎన్.జై శంకర్ గౌడ్ అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

# దొడ్డు రకం వడ్ల కు కూడా 500 రూపాయల బోనస్ చెల్లించాలి

బీజేపీ జనగామ మండల అధ్యక్షుడు లద్దునూరి మహేష్ యాదవ్

ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:



ఆరుగాలం కష్టపడి పంట పండిస్తున్న రైతులకు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు దొడ్డు రకం వడ్లకు కూడా గిట్టుబాటు ధరతో రూపాయలు 500 ల బోనస్ ఇవ్వాలని బీజేపీ జనగామ మండల అధ్యక్షుడు లద్దునూరి మహేష్ యాదవ్ అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు వరి ధాన్యానికి గిట్టుబాటు ధరపై 500 బోనస్ ఇస్తామని మాయ మాటలు చెప్పి ఇప్పుడు అధికారంలోని వచ్చి వరి ధాన్యానికి గిట్టుబాటు ధర పై రూ.500 బోనస్ హామీని తుంగలో తొక్కుతుందన్నారు.సన్న వడ్లు దొడ్డు రకం వడ్లు తేడా లేకుండా రైతు పండించిన వరి ధాన్యానికి మద్దతు ధరపై క్వింటాల్ కు రూ.500 బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్ పార్టీ మాట మార్చడం సరి కాదన్నారు.ఈ విషయం రైతులు గమనిస్తున్నారని,రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో రైతులు, తెలంగాణ ప్రజలు ఆలోచించి ఓటు వేస్తారన్నారు.అలాగే రైతులకు పంటల బీమా పథకాన్ని అమలు చేయాలని ఆరోపించారు.ఋణమాఫీ కాని రైతులకు రూ.2 లక్షల రుణమాఫీని తక్షణమే అమలు చేయాలన్నారు.

# శ్రీవాసవికన్యకాపరమేశ్వరిమాతానుఅన్న పూర్ణాదేవిగా అలంకరణ..

రావూరి సురేష్ కుమార్.
ప్రజా గొంతుక న్యూస్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్
జోగులాంబ గద్వాల.



జోగులాంబగద్వాలజిల్లా వడ్డేపల్లి మండలం శాంతినగర్,పట్టణంలోనిశ్రీవాసవికన్యకాపరమేశ్వరిఆలయంనందుదేవినవరాత్రుల్లోభాగంగా (నాల్గవరోజు)ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు రావూరి సురేష్ కుమార్ ఆధ్వర్యంలో ఆర్యవైశ్య మహిళలు,శ్రీకన్యకాపరమేశ్వరిఅమ్మవారిని అన్నపూర్ణదేవిగాఘనంగాఅలంకరించడంజరిగింది.ప్రాతఃకాలంనుంచిఅమ్మవారికిఅభిషేకాలు,హోమాలు బియ్యంతో అర్చనమరియుసాయంత్రంకుంకుమార్చనపల్లకిసేవమరియు కర్నూలు నుంచి వచ్చినటువంటి కూచిపూడికళాకారులచేసాంస్కృతికకార్యక్రమంజరిపించారు. సాయంత్రం మహిళలు పెద్ద సంఖ్యలో వచ్చి అమ్మవారినిదర్శించుకోవడం జరిగింది. పూజ అనంతరం భక్తులకు ఆలయ కమిటీ తరపున తీర్థ ప్రసాద వితరణలు ఘనంగానిర్వహించారు. కుంకుమార్చన సేవలో భాగంగాఆర్యవైశ్యసంఘమహిళలుపెద్దసంఖ్యలోపాల్గొనికార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ,సందర్భంగాఅధ్యక్షుడురావూరిసురేష్,కుమార్ మహిళలందరికీ ధన్యవాదాలుతెలియజేశారు.

# జిల్లా గ్రంథాలయ సంస్థ నూతన చైర్మన్ గా చిలుముల సువాసిని రెడ్డి .

ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు. ప్రముఖ సంఘ సేవకులు,బీసీ నాయకులు బండారి గంగాధర్.



శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, అక్టోబర్ 06: తెలంగాణలో బతుకమ్మ పండుగకు ముందు నామినేటెడ్ పోస్టుల భర్తీ జాతర మొదలైంది. తాజాగా రాష్ట్రంలోని పలు జిల్లాల్లో గ్రంథాలయ సంస్థకు చైర్మన్ లను రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. అందులో భాగంగా మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిలుముల సువాసిని రెడ్డిని నియమిస్తూ ఉత్తర్వులను జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం. చిలుమల సువాసినిరెడ్డిని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా నియమించడం పట్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రముఖ సంఘ సేవకులు బీసీ నాయకులు బండారి గంగాధర్, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అన్యృత్యం కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేసినటువంటి నాయకురాలిగా అనతి కాలంలోనే రాష్ట్ర ప్రభుత్వం సుహాసిని రెడ్డిని గుర్తించి పదవికి కృషి చేసినటువంటి నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి కి, మరియు రాష్ట్ర నాయకులు మైనంపల్లి హనుమంతరావు, జిల్లా అధ్యక్షులు రెడ్డిపల్లి ఆంజనేయులు గౌడ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన బండారి గంగాధర్ .

## దేవి నవరాత్రి ఉత్సవాలలో సతీ సమేతంగా పాల్గొన్న

## మిర్యాలగూడ ఎమ్మెల్యేు- బత్తుల లక్ష్మారెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: షేక్ షాకీర్: అక్టోబర్06: మిర్యాలగూడ: నల్లగొండ జిల్లా



నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోనీ అశోక్ నగర్ నందు దుర్గా దేవి నవరాత్రి ఉత్సవాలలో సతీ సమేతంగా పాల్గొన్న పాల్గొన్న మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బి ఎల్ ఆర్, బత్తుల మాధవి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు... అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేయడం జరిగింది.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మరియు జి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## ఘనంగా యువజన కాంగ్రెస్ నాయకులు చెంచెల

## నిఖిల్ నాయుడు జన్మదిన వేడుకలు



సూర్యాపేట: యువజన కాంగ్రెస్ నాయకులు చెంచల నిఖిల్ నాయుడు జన్మదిన వేడుకలు జిల్లా కేంద్రంలోని రెడ్ హౌజ్ లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా మాజీ మంత్రి సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి, ఏఐసిసి సభ్యులు రామిరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పబ్లిక్ క్లబ్ సెక్రటరీ కొప్పుల వేనారెడ్డి, పోతు భాస్కర్, ముఖ్యఅతిథిగా హాజరై కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎండీ అంజద్ అలీ, మున్సిపల్ ఫ్లోర్ కక్కిరేణి శ్రీనివాస్, కౌన్సిలర్ ఎలిమినేటి అభినయ్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చెరువులో పడి వ్యక్తి మృతి

**ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి :**



ఓదెల మండలంలోని కనగర్తి గ్రామానికి చెందిన పెర్క మొండయ్య (60) అనునతను తన భార్య చనిపోయినప్పటి నుంచి మానసికంగా బాధపడుతూ, గత కొంత కాలంగా మధ్యానికి బానిసై, శనివారం రాత్రి సమయంలో కనగర్తి గ్రామం లో ఉన్న దానం కుంట చెరువు వద్దకు బహిర్భూమికి వెళ్లి ప్రమాదవశాత్తూ చెరువు నీళ్ళలో పడి చనిపోయినాడని తన కూతురు దుబాసి రమ దరఖాస్తు చేయగా, ఏ .కిషన్ , హెడ్ కానిస్టేబుల్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనైనది ఎస్సై జి . అశోక్ రెడ్డి. తెలిపారు.

## వార్డులలో ఉన్న ప్రతి సమస్యనుపరిష్కరిస్తా

**మాజీమంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి**

**ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:**



సూర్యాపేట పట్టణంలోని 48 వార్డులలో ఉన్న ప్రతి సమస్యను పరిష్కరిష్కరించేందుకు కృషి చేస్తానని మాజీ మంత్రి సూర్యాపేట జిల్లా నియోజకవర్గ ఇన్చార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు.సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఆదివారం వార్డు ఇన్చార్జుల ముఖ్య నాయకుల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. ఆరు గ్యారెంటీల కు డిజిటల్ కార్డు ఉపయోగపడుతుందని అన్నారు. ప్రజల సమస్యల నుంచి పుట్టిందే కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. గృహ జ్యోతి కోసం వెళ్ళిన మహిళల్ని అధికారులు ఇబ్బంది పెడుతున్నారని మున్సిపల్ ఆఫీస్ కి వెళ్తే విద్యుత్ ఆఫీస్ కి వెళ్ళమని కరెంట్ ఆఫీస్ కి వెళ్తే మున్సిపాలిటీ వెళ్ళమని ఇబ్బంది పెడుతున్నారని అలాంటి సమస్యకు పరిష్కారం చూపుతామని అన్నారు. ఇంకా సూర్యాపేటలో గులాబీ వాసన పోలేదని గులాబీ వాసన ను తొలగించి మల్లెపూల వాసనను తీసుకొని రావాలని కోరారు. వార్డు లలో గత ప్రభుత్వం వలన అవకతవకం జరిగాయని కానీ మన ప్రభుత్వంలో అలాంటివి జరగవని అన్నారు. త్వరలో వారానికి మూడు రోజులు ఉదయం రెండు వార్డు లు సాయంత్రం రెండు వార్డు లు తిరుగుతూ ప్రతి సమస్యకు అక్కడనే పరిష్కారం కు చూపుతామని అలాగే వార్డులలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. రాజకీయ పార్టీ సమస్యలు ఉన్న, వ్యక్తిగత సమస్యలు ఉన్న నా దగ్గరికి రావచ్చని తెలిపారు. పార్టీ కోసం కష్టపడి పని చేసిన వాళ్లను పార్టీ ఎప్పుడూ వాళ్లకు అండగా ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొప్పుల వేణారెడ్డి, పోతు భాస్కర్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి చకిలం రాజేశ్వరరావు,పార్టీ పట్టణ అధ్యక్షుడు అంజద్ అలీ, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, వార్డు కౌన్సిలర్లు, వార్డ్ ఇన్చార్జిలు, పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**ప్రజా గొంతుక ప్రతినిధి : శాయంపేట అక్టోబర్ 6**



హనుమకొండ జిల్లా శాయంపేట మండలం గట్లగట్లకానిపర్తి గ్రామంలో నాగార్జున స్కూల్లో చదివిన 2005-2006 బ్యాచ్ విద్యార్థులు ఆదివారం ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు చిన్ననాటి తీపి గుర్తులను గుర్తు చేసుకుంటూ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ గుర్రం అశోక్ ప్రధానోపాధ్యాయులు గడ్డం రమేష్ ఉపాధ్యాయులు పడిగెల సుమన్, వలుగుల ధనుంజయ, బుర్ర రాజశేఖర్, యుగేందర్ రజిని, శైలజ విద్యార్థులు లోకేష్, సన్నీ ,ప్రవీణ్ ,రాజేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలికి నివాళులర్పించిన మాజీ ఎంపిపి

**ప్రజాగొంతుక ప్రతినిధి : శాయంపేట అక్టోబర్ 6**



హనుమకొండ జిల్లా శాయంపేట మండలం సాధనపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు జంగ సమ్మయ్య తల్లి సాంబలక్ష్మి శనివారం మృతిచెందారు విషయం తెలుసుకున్న మాజీ ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ఆదేశానుసారం మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి పూలమాలవేసి నివాళు లర్పించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ తో పాటు మాజీ వైస్ ఎంపీపీ లతా-లక్ష్మారెడ్డి మాజీ సర్పంచులు అరకిళ్ళ ప్రసాద్, పోడమేకల మమత-సంపత్ మండల యూత్ అధ్యక్షులు మారపల్లి మోహన్ గ్రామ అధ్యక్షులు పాపయ్య ,మాజీ వార్డ్ మెంబర్ సంతోష్ నాయకులు కరణ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామంలో బకాయిలు లేకుండా 100 శాతం రికవరీ

## కాకతీయ గ్రామీణ వికాస్ బ్యాంక్ తరపున సన్మానం

**ప్రజా గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం.**



జనగామ జిల్లా బచ్చన్నపేట మండల కేంద్రంలో కాకతీయ గ్రామీణ వికాస్ బ్యాంక్ బచ్చన్నపేట బ్రాంచ్ నందు సిబిఆర్ఎం మీటింగ్ నిర్వహించారు, ఆలింపురం గ్రామానికి చెందిన శ్రీ తులసి, వివో కవిత ,వివో ఏ కన్నెబోయినగూడెం గ్రామానికి చెందిన వెంబరి నాగభూషణం ని కూడా బకాయిలు లేకుండా 100 శాతం రికవరీ చేసినందుకుగాను బ్రాంచ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ గురుపిత్ సింగ్, ఫీల్డ్ ఆఫీసర్, నర్మిట ఏ పి ఎం రవి, సిసి కుమార్, బచ్చన్నపేట ఏపిఎం నాగేశ్వరరావు, సీసీలు సత్యనారాయణ, నరసింహులు ,విజయలక్ష్మి, తిరుమల, మరియు బ్రాంచి పరిధిలోని వివోఏలు పాల్గొన్నారు.

## బచ్చన్నపేట ఎస్సై హామీద్ నీ సన్మానించిన

## మాజీ ప్రజా ప్రతినిధులు

**ప్రజా గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం.**

బచ్చన్నపేట ఎస్సైగా నూతనంగా విధుల్లో చేరిన ఎస్సై హమీద్ ను బచ్చన్నపేట సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షుడు గంగం సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ సర్పంచులు మరియు,ప్రజా ప్రతినిధులు ఆదివారం కలిసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు దూడల కనకయ్య మండల కోఆర్డినేటర్ ఫిరోజ్ ,బి ఆర్ ఎస్ నాయకులు కొండి వెంకటరెడ్డి, ముశిని రాజు, ఈదులకంటి ప్రతాపరెడ్డి ,శశిధర్ రెడ్డి ,వెంకట్ రెడ్డి, ఆజాం ,భాస్కర్ రెడ్డి ,కోనేటి స్వామి, పర్వతం మధు ప్రసాద్, మీస శ్రీనివాస్ ,మందారపు వినయ్ నర్సిరెడ్డి, రాజనర్సయ్య ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.



# జీలకుంటలో దుర్గామాత నవరాత్రి సందర్భంగా మహా అన్నదాన కార్యక్రమం





**ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి:**

ఓదెల మండలం గ్రామంలో హనుమాన్ టెంపుల్ దగ్గర దుర్గదేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం రోజున మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించినారు. శ్రీ ఆంజనేయ కమిటీ సభ్యులు గౌరవ అధ్యక్షులు పత్తి సమ్మి రెడ్డి . వంగల రవీందర్ రెడ్డి. కమిటీ చైర్మన్ వంగల భాస్కర్ రెడ్డి. వైస్ చైర్మన్ గడ్డం శ్రీకాంత్. సభ్యులు బురుగుపెల్లి పుల్లారెడ్డి. దొడ్డిపల్లి శ్రీనివాస్. నల్ల రమణారెడ్డి. గడ్డం మహేష్. మారం భగవాన్ రెడ్డి. రౌతు కవిశ్వర్ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎస్సై ని సన్మానించిన బిజెపి నాయకులు.

**ప్రజా గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం.**



జనగామ జిల్లా బచ్చన్నపేట మండలానికి నూతన ఎస్సైగా ఎస్.కె హమీద్ స్వీకరించిన ఎస్సై ని బిజెపి మండల నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. వారిలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి సద్ది సోమిరెడ్డి, మండల సీనియర్ నాయకులు జూకాంటి గణేష్, పోతుల వెంకటేష్ యాదవ్, జనగామ జిల్లా సోషల్ మీడియా కోకన్వీనర్ గద్దరాజు, మరియు నాయకులు భాస్కర్, నగేష్, మల్లేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# మండల బిఆర్ఎస్ పార్టీ కో ఆర్డినేటర్ కు సన్మానం

## ఫిరోజ్ ను అభినందించిన బి ఆర్ఎస్ పార్టీ నాయకులు

**ప్రజా గొంతుక /బచ్చన్నపేట మండలం**



బిఆర్ఎస్ పార్టీ బచ్చున్నపేట మండల కోఆర్డినేటర్ ఫిరోజ్ గా సంవత్సరం పూర్తి చేసుకుని రెండో సంవత్సరంలో వెళ్తున్న మండల పార్టీ కోఆర్డినేటర్ ఫిరోజ్ కు కేక్ కట్ చేసి బిఆర్ఎస్ నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మండల కోఆర్డినేటర్ ఫిరోజ్ మాట్లాడుతూ కష్ట పరిస్థితుల్లో పార్టీ వెన్నంటి ఉండే ప్రతి కార్యకర్తకు మంచి గుర్తింపు లభిస్తుందని ప్రియతమ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి నాయకత్వంలో రాబోయే రోజులలో ప్రతీ కార్యకర్తకు మంచి గుర్తింపు లభిస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షులు గంగం సతీష్ రెడ్డి, ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షులు దూడల కనకయ్య, బిఆర్ఎస్ నాయకులు ముసిని రాజు గౌడ్, ఎండి ఆజాం, వెంకటరెడ్డి, భాస్కర్ రెడ్డి, రాజనర్సు, నర్సిరెడ్డి, కోనేటి స్వామి, పర్వతం మధు ప్రసాద్, బందారం వినయ్ కుమార్, మీసా శ్రీనివాస్, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ కార్యకర్తకు పరామర్శ

**ప్రజా గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం.**



జనగామ జిల్లా, బచ్చున్నపేట మండలం, కేశిరెడ్డిపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్త జక్కుల లక్ష్మణ్ తల్లి మృతి చెందడంతో జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి ,మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి ఆదేశానుసారం బచ్చన్నపేట బీసీ సెల్ మండల అధ్యక్షుడు దాచేపల్లి నర్సింగరావు కాంగ్రెస్ పార్టీ కార్యకర్త జక్కుల లక్ష్మణ్ ను పరామర్శించి వారి తల్లి పార్థివదేహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తకు ఎప్పుడు అండగా ఉంటుందని వారికి ధైర్యాన్ని నింపారు. ఈ సందర్భంగా బాల్నర్సయ్య ,కుందన శ్రీనివాస్, కర్నార్ల రాజు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు

# చిన్నారిని ఆశీర్వదించిన జర్నలిస్టులు

## ఘనంగా చిన్నారి రితన్య రెడ్డి జన్మదిన వేడుకలు

**ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం**




బచ్చన్నపేట మండల, రామచంద్రపురం గ్రామానికి చెందిన వస్వి క్ ఫౌండేషన్ సభ్యులు. సామాజిక కార్యకర్త ఆముదాల నిర్మల భూపాల్ రెడ్డి కూతురు రితన్య రెడ్డి రెండవ జన్మదిన వేడుకలు మండలంలోని ఎస్వి ఫంక్షన్ హాల్లో ఘనంగా జరిగాయి ఈ జన్మ దిన వేడుకలలో పాత్రికేయ మిత్రులు హాజరై రితన్య రెడ్డిని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తేలుకంటి మురళి ,వీర గౌడ్, హరి బిక్షపతి ,జంగిలి సాయిబాబా, చింతల మధు కృష్ణ, వనమైన వెంకటేష్, మల్లేశం ,బాల నరసయ్య, కర్ణాకర్, శ్రీను, బాల్ సిద్ధులు, రాజు పాల్గొన్నారు.

# గౌడ్ అన్నకు ప్రభుత్వ రక్షణ కిట్టు

**ప్రజా గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం.**



కల్లుగీత గీత కార్మికులు ప్రమాదాల బారిన పడకుండా కాపాడేదే కాటమయ్య రక్షణ కిట్టు అని జనగామ జిల్లా కోఆర్డినేటర్ వెంకటయ్య మల్లయ్య అన్నారు. ఆదివారం బచ్చన్నపేట మండల కేంద్రంలో వివిధ గ్రామాలకు చెందిన గీత కార్మికులకు ట్రైనర్స్ గూడ రవీందర్. వడ్లకొండ వెంకటేష్. మొలుగురి సంతోష్ కుమార్. పోతుల అంజయ్య. బాల్ ని కార్తీక్ వారి అధ్వర్యంలో మండల గీతా కార్మికులకు కాటమయ్య రక్షణ కిట్ పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ కల్లు గీత వృత్తిపై ఆధారపడి జీవనం సాగించే గీత కార్మికులను ప్రమాదాల నుండి రక్షించుట కొరకు, గాయాలు కాకుండా నివారించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాటమయ్య రక్షణ కిట్టు ఏర్పాటు చేసిందని తెలిపారు. గీత కార్మికులకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన కాటమయ్య రక్షణ కిట్టు కార్మికులకు ఎంతో ఉపయకరమైందని దీనిని ఉపయోగించుకోవడం వల్ల ప్రమాదాలను నివారణ నివారించవచ్చని అన్నారు. రక్షణ కిట్టు ఉపయోగించుకోకుండా తాటి చెట్టు ఎక్కి కిందపడితే ప్రభుత్వం ఎక్స్ గ్రేషియా ఇవ్వదని తెలిపారు. కావున రక్షణ కిట్టు ప్రతి గీత కార్మికుడు ఉపయోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన గీత కార్మికులు పాల్గొన్నారు

# డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు

**ప్రజా గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం.**



మద్యం సేవించి వాహనాల నడపరాదని బచ్చన్నపేట ఎస్సై హమీద్ వాహనదారులకు తెలిపారు.జనగామ నియోజకవర్గం బచ్చన్నపేట మండల కేంద్రంలో స్థానిక ఎస్సై హమీద్ ఆదివారం రోజున కోన్నే వెళ్ళే దారిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు.వాహనాల యొక్క పత్రాలను పరిశీలించారు.సరైన పత్రాలు లేని వారికి, మద్యం సేవించి వాహనం నడుపుతున్న వారికి ఆన్లైన్లో జరిమానాలు విధించారు.వాహన యజమానులు మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని, మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే యజమానులపై కేసు నమోదు చేస్తామన్నారు.వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ తప్పకుండా ధరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఆరు తరాల కుటుంబ సభ్యులు ఒకటే చోట కలిసిన వేళ..

**ప్రజా గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం..**



బచ్చన్నపేట మండలంలోనిఆరు తరాల కుటుంబీకులను ఏకం చేసి ఒకే వేదికపై అందరూ కలుసుకొని కుటుంబాల బాగోగులు తెలుసుకొని ఏకమైన సందర్భం ఆదివారం మండల కేంద్రంలోని శ్రీనిధి ఫంక్షన్ హాల్ లో చోటుచేసుకుంది. వివరాలలోకి వెళితే మండల కేంద్రానికి చెందిన బోడ కుంటి వంశీకులు గత తాత ముత్తాతల కుటుంబాల సభ్యులను ఏకం చేసి అందరం ఒకే వేదికపై నిలిచి అందరి బాగోగులు తెలుసుకోవడానికి ఈ కార్యక్రమాన్ని నిర్వహించుకున్నామని ఈ కార్యక్రమానికి ఆయా కుటుంబాల సభ్యులు అయిన బోడకుంటీ శ్రీను, బోడకుంటీ క్రాంతి కుమార్,బోడకుంటీ అనిల్,బోడకుంటీ శశిధర్,బోడకుంటీ పృధ్విలు ఏకమై తన కుటుంబాలకు సంబంధించిన కుటుంబ సభ్యులను కలుస్తూ చరవాణిలో మాట్లాడుతూ మనమంతా ఒకే కుటుంబానికి చెందిన వారము మనమందరము ఒక దగ్గర చేరి మన కుటుంబాల విషయాలను పంచుకుందామని చెప్పడంతో ఆయా కుటుంబాలకు చెందిన వారందరూ వస్తామని చెప్పి ఈరోజు కలుసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఆ కుటుంబాలలో ఒకరైన మాజీ ప్రభుత్వ విప్ బోడ కుంటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఇలా ఒకే వేదికపై తమందరం చేరుకోవడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని అన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరూ ఇలానే ప్రతి కుటుంబం కలిసిమెలిసి ఉంటే రాబోయే తరాలకు మనము సందేశాన్ని ఇచ్చిన వారం అవుతామని అన్నారు. కలసిన వారిలో డాక్టర్ బోడ కుంటి రాములు, రిటైర్డ్ టీచర్ బోడ కుంటి మల్లయ్య, బోడ కుంటి ప్రభాకర్, తదితర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.